ఋషి

ధర్మం కోసం అక్షర తపస్సు — తెలుగు దినపత్రిక

గురువారం
THURSDAY
28.11.2024
సంచిక: 100
సంపుటి: 16
వెల రూ.6.00
పేజీలు: 8
PAGES: 8
హైదరాబాద్
HYDERABAD

సమగ్ర కథనాలు, ఈ పేపర్ కోసం స్కాన్ చేయండి

Published From HYDERABAD || www.rhushinews.com || facebook: rhushinews || twitter: rhushinews || instagram: rhushinews

శ్రీకృష్ణుడి మాట

జరిగినదంతా మన మంచి కోసమే. జరుగుతున్న దంతా మన మంచి కోసమే. భవిష్యత్తులో ఏది జరిగినా అది మన మంచి కోసమే.

ముహూర్తం

గురువారం శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు కార్తీక మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:32 సూర్యాస్తమయం - సా. 5:36 తిథిజి త్రయోదశి ఉ. 8:40o వరకు సంస్కృత వారం బృహస్పతి వాసరః నక్షత్రం చిత్తా ఉ. 7:29 వరకు యోగం సౌభాగ్య మ. 3:57 వరకు కరణం గరజి రా. 7:32 వరకు వనిజ ఉ. 8:40o వరకు వర్జ్యం మ. 1:49 నుండి మ. 3:36 వరకు దుర్ముహూర్తం ఉ. 10:13 నుండి ఉ. 10:57 వరకు మ. 2:38 నుండి మ. 3:23 వరకు రాహుకాలం మ. 1:27 నుండి మ. 2:50 వరకు యమగండం ఉ. 6:32 నుండి ఉ. 7:55 వరకు గుళికాకాలం ఉ. 9:18 నుండి ఉ. 10:41 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:56 నుండి తె. 5:44 వరకు అమృత ఘడియలు రా. 12:30 నుండి రా. 2:17 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:42 నుండి మ. 12:26 వరకు



మతం మారితే రిజర్వేషన్ క్యాన్సిల్

రిజర్వేషన్ల కోసమే మతం మారితే రాజ్యాంగాన్ని మోసం చేయడమే

నమ్మకం లేకుండా వేరే మతంలోకి వెళ్తే కోర్టు అనుమతించదు

మత మార్పిడుల కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించేది లేదు

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ, నవంబర్ 27: మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్? పేర్కొంది. ఇలా తరువాయి 2 వ పేజీలో...

3 దేవాలయాలపై దాడులు

బంగ్లాదేశ్‌లో పెచ్చరిల్లుతున్న ఛాందసవాదం

ఆందోళనలో ఆ దేశ మైనారిటీ ప్రజలు

దాడులపై నిరసన చేపట్టిన హిందువులు

చిట్టగాంగ్‌లో హింసాత్మక ఘర్షణలు

2

ఏడాది పాలనలో కాంగ్రెస్ సాధించిందేమీ లేదు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

2

దిలావర్‌పూర్ రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్

లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో

వెనక్కి తగ్గినంత మాత్రాన కిలీటం ఏం పడిపోదు

నవంబర్ 30 నుంచి బీఆర్ఎస్ గురుకుల బాట

ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

3

ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేత

నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు

దిలావర్‌పూర్ ప్రజల ఆందోళనతో దిగొచ్చిన సర్కారు

గ్రామస్తులతో కలెక్టర్ చర్చలు

3

పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం



చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత?

హైదరాబాద్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే తరువాయి 2 వ పేజీలో...

సర్కారు బడి పిల్లలకు కార్పొరేట్ సిలబస్

భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ప్రత్యేక చర్యలు

సిలబస్‌పై కమిటీ.. విద్యార్థుల విద్యా నాణ్యతపై దృష్టి

భద్రాచలం, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): విద్యార్థులకు పుస్తకాల్లో ఉన్నవి చెప్పి పంపిస్తే ఏం ప్రయోజనం? ఆ పుస్తకం నుంచి చెప్పే పాఠాలు విద్యార్థుల బుర్రకు ఎక్కుతున్నాయా? వారు ఏం నేర్చుకుంటున్నారు? విద్యార్థుల్లో ఊహాశక్తి ఏ స్థాయిలో బలపడుతోంది? వంటి అంశాలను పరిశీలిస్తేనే.. విద్యార్థుల్లో విద్య ప్రమాణాలు, నేర్చుకునే తత్వం, ఊహా సామర్థ్యాలు మరింత పెరుగుతాయి. కొన్ని కార్పొరేట్ స్కూళ్లలో పుస్తకాల్లో సిలబస్ కాకుండా.. వారిని ప్రయోగశాలకు దగ్గరగా ఉంచుతూ, విద్యార్థుల ఐక్యాను పెంచుతున్న మాట వాస్తవం. ఇలాంటి ప్రమాణాలే ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటే.. వాటిని విద్యార్థులు నేర్చుకుంటే కార్పొరేట్ స్థాయి పాఠశాలల విద్యార్థులతో పోటీ పడి గొప్ప చదువులు చదవగలుగుతారు. ఆ దిశగా తరువాయి 2 వ పేజీలో...

లోక్‌సభలో అదానీ లొల్లి

మోదీ సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి

కేంద్రాన్ని డిమాండ్ చేసిన ప్రతిపక్షాలు

సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ

అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్

కఠినమైన చట్టాలు తేవాలన్న అశ్వినీ వైష్ణవ్

5

మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు

మోదీ నిర్ణయమే ఫైనల్

ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు

5



మోదీతో పవన్ కల్యాణ్ భేటీ

డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. తొలిసారి ఢిల్లీలో ప్రధానితో పవన్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టి అనంతరం ఇప్పటికే పవన్ ఓసారి ఢిల్లీ పర్యటనకు వచ్చిన పవన్ కల్యాణ్ ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

2

వైష్ణోదేవి రోప్‌వే ప్రాజెక్టుపై ఆందోళన

8 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు

2

ఋషి దినపత్రిక కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా పనిచేయుటకు మండలాల వారీగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్న యువకులు 9666711515 నంబర్‌కు వాట్సాప్ ద్వారా,
rhushinews@gmail.com
మెయిల్‌కు బయో డేటా పంపగలరు.

3 దేవాలయాలపై దాడులు

బంగ్లాదేశ్‌లో పెచ్చరిల్లుతున్న ఛాందసవాదం

ఆందోళనలో ఆ దేశ మైనారిటీ ప్రజలు

దాడులపై నిరసన చేపట్టిన హిందువులు

చిట్టగాంగ్‌లో హింసాత్మక ఘర్షణలు

ఢాకా, నవంబర్ 27: బంగ్లాదేశ్‌లో హిందూ దేవాలయాలపై దాడులు మరింత పెరుగుతున్నాయి. తాజాగా దుండగులు మూడు దేవాలయాలను ధ్వంసం చేశారు. ఆ దేశంలో హిందూ మైనారిటీలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో దాడులకు వ్యతిరేకంగా చిట్టగాంగ్‌లో నిరసనలు చేపట్టగా.. అవి హింసాత్మకంగా మారాయి. దుండగులు హిందూ దేవాలయాలను లక్ష్యంగా చేసుకొని దాడులకు తెగబడ్డారు. చిట్టగాంగ్‌లో దుండగులు లోక్‌నాథ్ ఆలయం, ఫిరంగి బజార్‌లోని మానస మాత ఆలయం, హజారీ లేన్‌లోని కాళీ మాత ఆలయాన్ని ధ్వంసం చేశారు. బంగ్లాదేశ్‌లో హిందూ నాయకుడు, ఇస్కాన్ సభ్యుడు చిన్మోయ్ కృష్ణ దాస్ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయి. ఆయన బెయిల్‌ను కోర్టు రద్దు చేసింది. మరోవైపు దేశంలో మహ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వ పాలనలో ఇస్లామిక్ ఛాందసవాదుల నియంత్రణ లేకుండా పోయిందని, దేశంలోని హిందువులను తుడిచిపెట్టే ప్రయత్నం జరుగుతోందని దేవాలయాలపై దాడులు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఆగస్టు 5న షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయిన తర్వాత దేశంలో హిందువులపై మారణహోమం జరుగుతోంది. ఇస్లామిక్ ఛాందసవాదుల వ్యవస్థీకృత దాడులకు ప్రతిస్పందనగా హిందువులు పెద్ద సంఖ్యలో శాంతియుతంగా నిరసనలు చేయడం మొదలు పెట్టడంతో.. ఇలాంటి చర్యలు ప్రారంభమయ్యాయి. హిందువుల నిరసనలు ఇస్కాన్ ద్వారా నిర్వహిస్తున్నట్టు సమాచారం. ప్రముఖ హిందూ నాయకుడు, ఇస్కాన్‌కు చెందిన చిన్మోయ్ కృష్ణ దాస్‌ను సోమవారం ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపిన విషయం తెలిసిందే.

బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ నిషేధానికి పిటిషన్

బంగ్లాదేశ్‌లో ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభు బంగ్లాదేశ్ జెండాను అవమానపరిచారనే ఆరోపణలతో ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై హిందువులు భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్కాన్ సంస్థను నిషేధించాలని బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలైనట్లు తెలుస్తోంది. ఇస్కాన్ కార్యకలాపాలపై బంగ్లాదేశ్ హైకోర్టు దృష్టి సారించగా, దేశంలో శాంతి భద్రతల పరిస్థితిపై గురువారం ఉదయానికి నివేదిక ఇవ్వాలని అటార్నీ జనరల్‌కు ఆదేశాలిచ్చింది. ఉద్రిక్తతలు పెరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పేర్కొంది. బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం, చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొని బంగ్లాదేశ్ జెండా పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయనను ఢాకా విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇక చిన్మయ్ అరెస్టును వ్యతిరేకిస్తూ హిందువులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఇప్పటికే మైనారిటీలపై దాడులు జరగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇస్కాన్ కార్యకలాపాలు, చిన్మయ్ కృష్ణదాస్‌పై ఆరోపణల నేపథ్యంలో, బంగ్లాదేశ్‌లో మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రయత్నించాలని మతపరమైన సంఘాలు కోరాయి.

సర్కారు బడి పిల్లలకు కార్పొరేట్ సిలబస్

మొదటి పేజీ తరువాయి

ఆలోచించిన భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే పుస్తకాలను పరిశీలించి.. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి సిలబస్ తీసుకురావాలని సంకల్పించి ఆ దిశగా అడుగులు వేశారు. సిలబస్ కోసం ప్రత్యేకంగా కమిటీ వేసి.. కొన్ని పుస్తకాలను సిద్ధం చేయించారు. వాటిని త్వరలోనే విద్యార్థులకు అందజేయనున్నారు. విద్యార్థుల మేధో శక్తిని పెంచేందుకు కొత్త పుస్తకాలను పరిచయం చేస్తున్నట్లు ఆయన 'ఋషి ప్రతినిధి'తో వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించి, వారిని సమాజంలో గొప్పవారిగా తీర్చిదిద్దే క్రమంలో ఇది మొదటి అడుగుగా ఆయన అభివర్ణించారు.

మోదీతో పవన్ కల్యాణ్ భేటీ

న్యూఢిల్లీ, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. పార్లమెంట్‌లోని ప్రధాని కార్యాలయంలో దాదాపు అరగంట పాటు సాగిన ఈ సమావేశంలో ఏపీకి సంబంధించి పలు కీలక అంశాలపై ప్రధాని మోదీతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చర్చించినట్లు తెలుస్తుంది. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. తొలిసారి ఢిల్లీలో ప్రధానితో పవన్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టి అనంతరం ఇప్పటికే పవన్ ఓసారి ఢిల్లీ పర్యటనకు వచ్చిన విషయం విధితమే. ఇక ప్రధాని మోదీతో భేటీకి ముందు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తో సైతం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. పవన్ వెంట ఎంపీలు వల్లభనేని బాలశౌరి, ఉదయ శ్రీనివాస్‌లు ఉన్నారు. ఇక పార్లమెంట్ భవనంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి.. పవన్‌ను కలిశారు.

రాశిఫలాలు 28.11.2024

మేషం: ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చెయ్యడం మంచిది కాదు. మాతృ వర్గ బంధువుల నుండి వివాదాలు కలుగుతాయి. చేపట్టిన పనులులో జాప్యం కలుగుతుంది. నూతన వాహన కొనుగోలు ప్రయత్నాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులకు రావలసి అవకాశములు అందక నిరాశ పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: ఇంట బయట సంతోషకర వాతావరణం ఉంటుంది. నూతన వస్తు వస్త్ర లాభలు పొందుతారు. సంతాన విద్యా ఉద్యోగ విషయాలలో ఆశించిన ఫలితాలు పొందుతారు. అన్నివైపుల నుండి ఆదాయం అందుతుంది. వృత్తి ఉద్యోగాలు సంతృప్తికరంగా సాగుతాయి. నూతన వాహన యోగం ఉన్నది.

మిథునం: మానసిక అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. కుటుంబ విషయంలో తొందరపాటు ఆలోచనలు ఇబ్బందికి గురిచేస్తాయి. వృత్తి వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఇతరులతో వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. వృధా ఖర్చులు పెరుగుతాయి. చిన్ననాటి మిత్రులతో ఆధ్యాత్మిక, సేవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

కర్కాటకం: ముఖ్యమైన పనులు ప్రారంభించి విజయం సాధిస్తారు. కుటుంబ విషయంలో నూతన ఆలోచనలు అమలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ఆశించిన రీతిలో ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటారు. నిరుద్యోగులకు నూతన అవకాశములు అందుతాయి. ఉద్యోగుల కష్టం ఫలిస్తుంది.

సింహం: చేపట్టిన పనులలో అవాంతరాలు చికాకు పరుస్తాయి. వృత్తి ఉద్యోగాలలో మీ శ్రమకు తగిన గుర్తింపు లభించదు. ఆర్థిక వ్యవహారాలలో స్వంత ఆలోచనలు కలసిరావు. భాగస్వామ్య వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. గృహమున కొందరి ప్రవర్తన ఆశ్చర్యం కలిగిస్తుంది.

కన్య: ఋణ పరమైన సమస్యలు నుండి బయటపడతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో కొన్ని పనులను పూర్తిచేస్తారు. వృత్తి, ఉద్యోగాలలో ఉన్నత పదవులు పొందుతారు. వ్యాపారాలలో అంచనాలను దాటి లాభాలు అందుతాయి.

తుల: బంధు మిత్రులతో గృహమున ఆనందంగా గడుపుతారు. చేపట్టిన పనులలో అవరోధాలు ఉన్నప్పటికీ సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థిక ఇబ్బందులు అధిగమించి దీర్ఘకాలిక ఋణాలు సైతం తీర్చగలుగుతారు. ఉద్యోగాలలో అధికారుల ఆదరణ పెరుగుతుంది. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

వృశ్చికం: ఇంటా బయట మీ మాటకు విలువ పెరుగుతుంది. భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో కుటుంబ సభ్యులతో విశేషంగా పాల్గొంటారు. వృత్తి ఉద్యోగాలలో అరుదైన అవకాశములు అందుతాయి. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

ధనస్సు: శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు చికాకు పరుస్తాయి. ఇతరులపై మీ ఆలోచనా విధానం మార్చుకోవడం మంచిది. అనుకున్న సమయానికి అనుకున్న విధంగా పనులు పూర్తికావు. బంధు మిత్రులతో చిన్న చిన్న విభేదాలు తప్పవు. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి.

మకరం: నూతన వస్తు వాహన సౌకర్యాలు పొందుతారు. ధనపరంగా చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. బంధు మిత్రుల సమాగమం ఆనందం కలిగిస్తుంది. ఉద్యోగాలలో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. దూర ప్రయాణ సూచనలున్నవి. చేపట్టిన పనులు సజావుగా సాగుతాయి. నిరుద్యోగ సమస్యలు పయిష్కారామౌతాయి.

కుంభం: ఇంట బయట మీ మాటకు విలువ పెరుగుతుంది. చేపట్టిన పనులలో జాప్యం కలిగిన నిదానంగా పూర్తిచేస్తారు. కీలక వ్యవహారాలలో సోదరుల సలహాలను తీసుకుని ముందుకు సాగడం మంచిది. సంతాన ఆరోగ్య విషయంలో శుభవార్తలు అందుతాయి. ఉద్యోగ వాతావరణం అనుకూలంగా ఉంటుంది.

మీనం: దీర్ఘ కాలిక అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. ధన విషయాలలో ఇతరులకు తొందరపడి మాట ఇవ్వడం మంచిది కాదు. వృత్తి వ్యాపారాలలో శ్రమాధిక్యత పెరుగుతుంది. ప్రారంభించిన పనులు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగ వాతావరణం సమస్యాత్మకంగా ఉండి శిరో బాధలు పెరుగుతాయి.

రోప్‌వే ప్రాజెక్టుపై ఆందోళన

జమ్మూకశ్మీర్‌లోని కాట్రా బేస్ క్యాంప్ వద్ద రోప్‌వే ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించారు. ట్రెక్కింగ్ రూట్‌లో ఆ రోప్‌వే నిర్మించాలనుకున్నారు. కానీ రియాజీ జిల్లాకు చెందిన కొందరు.. ఆ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు 8 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భూపిందర్ సింగ్, సోహన్ చాంద్ నేతృత్వంలోని ఆందోళనకారులు.. ప్రతిపాదిత రోప్‌వే ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అయితే వాళ్లను పోలీసులు అడ్డుకోవడంతో.. ఘర్షణలు తలెత్తాయి. సింగ్, చాంద్‌ను అరెస్టు చేశారు. సోమవారం జరిగిన ఘర్షణకు చెందిన ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ప్రదర్శన చేపట్టారు. **శ్రీనగర్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి):**

మతం మారితే రిజర్వేషన్ క్యాన్సిల్

మొదటి పేజీ తరువాయి

చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడిరది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్? డివిజన్ కర్క్ల పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్పినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా

స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషనర్లకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

ఏడాది పాలనలో కాంగ్రెస్ సాధించిందేమీ లేదు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు తప్ప ఏమీ సాధించలేదని అన్నారు. సమస్యలపై మాట్లాడితే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారని... తన డీఎన్ఏ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. మిగిలిన వారి మాదిరి 10 పార్టీలు మారిన డీఎన్ఏ తనది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 1 నుంచి 5 వరకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్రం నష్టపోతుందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపడుతోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్మాణాత్మక పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.

ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

అధికారులు పని చేస్తారా? అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిలున్నారని.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణ పేట జిల్లా మానగూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా.. వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శైలజ అనే విద్యార్థి పరిస్థితి విషమించి.. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శైలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విషమించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేత

నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు

దిలావర్‌పూర్ ప్రజల ఆందోళనతో దిగొచ్చిన సర్కారు

నిర్మల్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): నిర్మల్ జిల్లాలోని ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యవహారం కీలక ములుపు తిరిగింది. ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థులతో చర్చించిన కలెక్టర్... ఫ్యాక్టరీ పనులు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై సీఎంతో మరోసారి చర్చిస్తామన్నారు.ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యవహారంలో కీలక ట్విస్ట్ చోటుచేసుకుంది. రెండు రోజులుగా ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేయాలంటూ దిలావర్పూర్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల తీవ్ర ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నిరసన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు, నాలుగు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తప్పకుండా గుర్తిస్తామని హామీ ఇచ్చారు. మేరకు ఫ్యాక్టరీ పనులు తక్షణమే నిలిపివేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గత ప్రభుత్వం దిలావర్పూర్ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది. అప్పటి నుంచి గ్రామస్తులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఇటీవల ఫాక్టరీ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేస్తుండటంతో.. మంగళవారం గ్రామస్తులు మరోసారి ఫ్యాక్టరీ రద్దు చేయాలని రోడ్డెక్కారు. దాదాపు 10 గంటలకు పైగా పిల్లా పెద్దా అంతా కలసి అర్ధరాత్రి వరక ధర్నాకు దిగారు. గ్రామస్తులకు నచ్చజెప్పడానికి వచ్చిన ఆర్డీవో కళ్యాణిని బంధించారు. ఎట్టకేలకు ఎస్పీ జోక్యం చేసుకొని ఆర్డీవోను వారి నుంచి విడిపించి, పలువురి అరెస్ట్ చేశారు.బుధవారం మరోసారి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. మహిళలు పురుగుల మందు డబ్బాలతో రోడ్డు మీదికి వచ్చి అరెస్ట్ చేసిన వారి తక్షణమే విడుదల చేయాలని పట్టు బట్టారు. ఫాక్టరీని రద్దు చేయాలంటూ ఆందోళనకు చేపట్టారు. ఈ వ్యవహారం స్పందించిన కలెక్టర్ అభిలాష అభినవ్ గ్రామస్తులతో చర్చలు చేపట్టారు. అనంతరం ఫ్యాక్టరీ పనులు తక్షణమే నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమస్య ప్రభుత్వానికి నివేదిక పంపించామని, మరోసారి సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఖమ్మం జిల్లాలో వృద్ధ దంపతుల హత్య!

ఖమ్మం, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కేంద్రంలో వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురయ్యారు. నిద్రిస్తున్న ఇద్దరినీ దిండుతో మోది హత్య చేసినట్లు భావిస్తున్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఎర్ర వెంకటరమణ (68), కృష్ణకుమారి (62) అనే దంపతులు నివాసం ఉంటున్నారు. ఈ దంపతులిద్దరినీ మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హతమార్చారు. బుధవారం మధ్యాహ్నం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం బయటికి తెలిసింది. ఇంట్లో దంపతులు ఇద్దరే ఉండటాన్ని అదునుగా భావించిన దుండగులు బంగారు నగలు, నగదు కోసమే హత్య చేసి ఉంటారని తొలుత భావించారు. కాగా హత్య అనంతరం ఇంట్లో బంగారం, నగదు ఎక్కడివి అక్కడే ఉండటంతో ఇవి పక్కా ప్రణాళికతో జరిగిన హత్యలుగా పోలీసులు అంచనా వేస్తున్నారు. వెంకట రమణకు పెరాలసిస్ ఉండటంతో కాస్త ఆదరవు కోసం ఇంట్లోని ఒక గదిని గుర్తు తెలియని వ్యక్తులకు కిరాయికి ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. కాగా దంపతుల హత్య అనంతరం వారు కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. ఇటు క్లూస్ టీం బృందం కూడా పరిశీలన జరుపుతోంది. కాగా ఇంటి సమీప ప్రాంతంలోనే కారం పొడి డబ్బాతో పాటు శీతల పానీయాల బాటిల్స్ లభించడంతో అనుమానంతో వాటిని సేకరించారు.

అర్ధరాత్రి వేళ 'ఆపరేషన్ చబుత్ర'

ఆకతాయిల ఆటకట్టించిన నల్గొండ పోలీసులు

నల్గొండ, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): ఆపరేషన్ చబుత్ర తో నల్గొండ జిల్లా పోలీసులు ఆకతాయిల ఆటకట్టించారు.అర్ధరాత్రి వేళ పకడ్బందీగా ఆపరేషన్ చబుత్రను చేపట్టారు. ఆవారా గా తిరుగుతున్న 84 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. 48 బైకులు, 5 కార్లు, 3 ఆటోలు, 80 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 24 డ్రంకెన్ డ్రైవ్ కేస్ లు నమోదయ్యాయి.అర్ధరాత్రి పూట ఆవారాగా తిరుగుతున్న ఆకతాయిల ఆటకట్టించేందుకు నల్గొండ పోలీసులు కొత్త ఆపరేషన్ మొదలు పెట్టారు. ఆపరేషన్ చబుత్ర పేరున చేపట్టిన ఆపరేషన్ లో అర్ధరాత్రిళ్లు ఆరు బయట అరుగుల మీద కూర్చొని బాతాకానీలు కొడుతున్న ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి నల్గొండ జిల్లా కేంద్రంలో నల్గొండ డీఎస్పీ కె శివరాం రెడ్డి, వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నలుగురు సిఐలు, 12 మంది ఎస్సైలు, 80 మంది కానిస్టేబుల్ మొత్తం 10 చెకింగ్ బృందాలుగా, 10 పెట్రోలింగ్ పార్టీలుగా నల్గొండ పట్టణాన్ని అష్టదిగ్బంధం చేశారు. రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 84 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ చేశారు. వీరందరి నుంచి 48 బైకులు, 5 కార్లు, 3 ఆటోలు, 80 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన 24 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.అర్ధరాత్రి అరుగుల (చబుత్ర) మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాసులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై పోలీసులు ఫోకస్ పెడుతున్నారు. తప్ప తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతూ.. గొడవలు సృష్టిస్తున్న, అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించమని పోలీసు అధికారులు హెచ్చరించారు. అలాగే ఇప్పుడు జరుగుతున్న నేరాల్లో ముఖ్యంగా మైనర్లు, 30 సంవత్సరాల లోపు ఉన్నవాళ్లే అధికంగా ఉంటున్నారని, వీళ్లకు కౌన్సిలింగ్ ఇస్తామని ప్రకటించారు." నల్గొండ పట్టణాన్ని నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. దీనికి పట్టణ వాసులు సహకరించాలి.." అని నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి కోరారు. మంగళవారం రాత్రి పట్టుబడిన వారందరినీ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని టిటిఐ సెంటర్ లో వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. అర్ధరాత్రి సమయంలో ఎలాంటి కారణం లేకుండా ఆవారాగా తిరగడం, తాగి వాహనం నడపడం వల్ల జరిగే నష్టాల గురించి మరో సారి కూడా కౌన్సిలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

రామంతాపూర్‌లో పేలిన ఎలక్ట్రిక్ బైక్

పక్కన ఉన్న మరో 8 బైక్ లు దగ్ధం..!

హైదరాబాద్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): హైదరాబాద్ రామంతాపూర్‌లో ఓ ఇంట్లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఎలక్ట్రిక్ బైక్ బ్యాటరీ ఒక్కసారిగా పేలి మంటలు చెలరేగాయి. దీంతో ఆ పక్కనే పార్కింగ్ లో ఉన్న మరో 8 బైక్ లకు మంటలు వ్యాపించాయి. బుధవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో వివేక్ నగర్ లో ఈ ఘటన చోటు చేసుకుంది. మంటలను అదుపు చేసేందుకు స్థానికులు ప్రయత్నించారు. అప్పటికే పూర్తిగా బైకులు దగ్ధమయ్యాయి. కేసు నమోదు చేసుకున్న ఉప్పల్ పోలీసులు%ా% అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఇటీవలే జగిత్యాల జిల్లాలో కూడా ఎలక్ట్రిక్ బైక్ పేలింది. జగిత్యాల రూరల్ మండలం బాలపెల్లి గ్రామంలో బైక్‌కు ఛార్జింగ్ పెడుతుండగా.. ఈ ఘటన జరిగింది. ఛార్జింగ్ పెట్టిన కేవలం ఐదు నిమిషాలలోనే బైక్ పేలిపోయింది. కొనుగోలు చేసి 40 రోజులు కాకముందే బైక్ పేలడంపై బాధితుడు బెతి తిరుపతి రెడ్డి, కుటుంబ సభ్యుల ఆందోళన వ్యక్తం చేశారు. బైక్ డిక్కీలోనే వరి ధాన్యం డబ్బులు సుమారు రూ.1.90 లక్షలు ఉన్నట్టు బాధితుడు తిరుపతి రెడ్డి వాపోయారు.

ఒవైసీ నిర్మాణాల్ని ఎందుకు కూల్చడం లేదు?

మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్

హైదరాబాద్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేద, మధ్యతరగతి వర్గాల ఇళ్లను కూల్చేస్తున్నాడని, కానీ కాంగ్రెస్ ఉన్నత వర్గం, వారి బీఆర్ఎస్ మిత్రపక్షం, ఒవైసీ సోదరుల విశాలమైన అక్రమ నిర్మాణాలను, రాజభవనాల వంటి ఫాంహౌస్‌లను మాత్రం కూల్చడం లేదని మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, భూసేకరణ, రహదారుల పేరుతో ఫార్మా కంపెనీల పేరుతో భూములు లాక్కుంటున్నారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ నిర్వాసితులకు న్యాయం జరగాలన్నదే తమ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో ప్రజలు బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మూసీ ప్రక్షాళన చేపట్టినా దానిని పూర్తి చేసేది మాత్రం తమ బీజేపీ ప్రభుత్వమేనని వ్యాఖ్యానించారు. అయితే మూసీ ప్రక్షాళన కంటే ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. కులగణన నివేదిక రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు.

బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ పరిపాలన

కేసీఆర్, రేవంత్ రెడ్డిలు రాహుల్ గాంధీకి కుడి, ఎడమ కన్నులు

బీజేపీ సీనియర్ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



హైదరాబాద్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్లను తిరిగిచ్చిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి... కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోవడానికి కారణమైన కాంట్రాక్టర్ విరాళాన్ని ఎందుకు తిరిగివ్వలేదని బీజేపీ సీనియర్ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. కేసీఆర్, రేవంత్ రెడ్డిలు రాహుల్ గాంధీకి కుడి, ఎడమ కన్నులాంటి వారని విమర్శించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలన తీరు బీఆర్ఎస్ అడుగుజాడల్లో వెళ్తున్నట్లుగానే ఉందన్నారు. బీఆర్ఎస్ సకల జనుల సర్వే అంటే కాంగ్రెస్ సమగ్ర కుల సర్వే అంటోందన్నారు. రెండు ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల మయం చేస్తున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ కూడా ఫిరాయింపులకు పాల్పడుతోందని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాటకాలను తాము బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. అక్రమ నిర్మాణం పేరిట అయ్యప్ప సొసైటీ కట్టడాలను కేసీఆర్ ప్రభుత్వం కూల్చేసిందని, ఇప్పుడు హైడ్రా పేరుతో కాంగ్రెస్ నిర్మాణాలు కూల్చేస్తోందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులను జైలుకు పంపుతామని కాంగ్రెస్ చెప్పిందని, కానీ అదేమీ జరగడం లేదన్నారు.ఆరు మోసాలు... అరవై ఆరు అబద్ధాలతో టైంపాస్ చేస్తామంటే కుదరదన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే దోచుకోవడం... దాచుకోవడమేనా? అని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో అత్యాచారాలు, హత్యలు జరిగాయన్నారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వం బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

దిలావర్‌పూర్ రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్

లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో.. వెనక్కి తగ్గినంత మాత్రాన కిరీటం ఏం పడిపోదు

నవంబర్ 30 నుంచి బీఆర్ఎస్ గురుకుల బాట

ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం... ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు.ఢిల్లీలో రైతుల సంఘటన శక్తితో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని కేటీఆర్ రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు.తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తా రోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేదన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.

మక్తల్‌లో పోలీసుల అత్యుత్సాహం

బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు

హైదరాబాద్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): మక్తల్‌లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శనకు వెళ్తారనే అనుమానంతో బుధవారం తెల్లవారు జామున మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు నియోజక వర్గవ్యాప్తంగా వివిధ మండలాలకు చెందిన నేతలను అరెస్టు చేసి జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మద్దూర్ పోలీస్ స్టేషన్‌కు నారాయణపేట పోలీసులు తరలించారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు.

డిసెంబర్‌లో స్కూళ్లకు భారీగా సెలవులు

9 రోజులు హాలీడేస్ వచ్చే అవకాశం

హైదరాబాద్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): తెలుగు రాష్ట్రాల్లో దసరా నుంచి స్కూళ్లకు సెలవులు ఎక్కువగా వస్తుంటాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలలో దసరా సెలవులు వచ్చాయి. దీపావళి కూడా అక్టోబర్ నెలలోనే వచ్చింది. దీంతో అక్టోబర్ లో స్కూళ్లకు ఎక్కువగానే సెలవులు వచ్చాయి. నవంబర్ లో పండుగలు లేకపోవడంతో పూర్తిగా బడికి వెళ్లిన స్టూడెంట్స్ కు మళ్లీ సెలవుల సీజన్ ప్రారంభం అయ్యింది. డిసెంబర్ నెలలో దాదాపుగా 9 రోజులు సెలవులు వస్తున్నాయి. వీటిల్లో 7 సెలవులు ప్రభుత్వ హాలీడేస్ కాగా... రెండు ఐచ్ఛిక సెలవులుగా ఉన్నాయి. ఇక మిషనరీ స్కూల్స్ లో 10 రోజులు హాలీడేస్ ఇచ్చే అవకాశం ఉంది. క్రిస్మస్ పండుగ సందర్భంగా మిషనరీ పాఠశాలల్లో అదనపు సెలవులు ఉంటాయి. డిసెంబర్ నెలలో పాఠశాలలకు భారీగా రానున్నాయి. డిసెంబర్ లో 5 ఆదివారాలు, ఒక రెండో శనివారం, క్రిస్మస్ హాలీడే కలిపి 7 రోజులు హాలీడేస్ ఉన్నాయి. కొన్ని పాఠశాలలకు క్రిస్మస్ ముందు లేదా తర్వాత రోజు కూడా సెలవు ప్రకటిస్తారు. దీంతో సెలవులు 8 రోజులకు చేరాయి. మిషనరీ పాఠశాలలకు విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం 5 రోజులు సెలవులు ప్రకటించింది. డిసెంబర్ 23 నుంచి 27 వరకు ఐదు రోజులు హాలీడేస్ మంజూరు చేశారు. డిసెంబర్ లోని 5 ఆదివారాలు కలిపి మొత్తం 10 రోజులు మిషనరీ పాఠశాలలకు సెలవులు రానున్నాయి. రెండో శనివారం సెలవుతో కలిపితే వీటి సంఖ్య 11కు చేరుతుంది. ఇక జనవరిలో సంక్రాంతి సెలవుల సందడి ఉంటుంది. డిసెంబర్, జనవరి సెలవులు పూర్తైన తర్వాత విద్యార్థులు పరీక్షల సన్నద్ధత మొదలవుతుంది. ఏపీలో క్రిస్టియన్ మైనారిటీ విద్యాసంస్థలకు డిసెంబర్ 22 నుంచి 29 సెలవులు ఇచ్చే అవకాశం ఉంది. ఏపీలో మరోసారి స్కూళ్లకు వరుస సెలవులు వచ్చే అవకాశాలున్నాయి. వర్షాకాలంలో భారీ తుపానులు, వరదల కారణంగా భారీగా సెలవులు వచ్చిన సంగతి తెలిసిందే.

ప్రజాపాలన అంటే నిర్బంధాలా?

నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?

కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): ప్రజాపాలన అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మాగనూరు జెడ్పీ హైస్కూల్‌లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తారని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తారనే భయంతో తెల్లవారుజామునే అక్రమ అరెస్టులకు తెరలేపింది కాంగ్రెస్ సర్కార్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజా పాలను అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు, ప్రజలు నిలదీస్తార నే భయంతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలను నిర్బంధిస్తూ, తెలంగాణ ఉద్యమం నాటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వ అణిచివేతలను తలపిస్తున్నా యన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి, కార్యకర్తల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ గడ్డ పోరాటాల పురిటిగడ్డ.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా తిరుగుబాటులను అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. దీంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు.

పింఛన్ కోసం వృద్ధులు పడిగాపులు

కాంగ్రెస్ హయాంలో 20వ తేదీ దాటినా రాని పరిస్థితి :కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): మాజీ సీఎం కేసీఆర్ పాలనలో వృద్ధులు ఎవరి మీద ఆధారపడకుండా మందు బిళ్లలు, ఇంటి నిత్యావసరాలు పింఛన్ డబ్బులతో తెచ్చుకునేవారని, కానీ కాంగ్రెస్ పాలనలో అది సాధ్యం కావడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ఏలుబడిలో వృద్ధులు పింఛన్ల కోసం పడిగాపులు పడుతున్నారన్నారు. నెలానెలా సరైన సమయంలో పింఛన్లు ఇవ్వకపోవడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నిత్యం ఎక్కడో చోట పింఛన్ల కోసం రోడ్డెక్కుతున్న ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో పింఛన్ వృద్ధులు రోడ్డెక్కి వెంటనే పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో నెలనెలా సక్రమంగా పింఛన్ వచ్చేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక పింఛన్ డబ్బుల కోసం ఎదురుచూడాల్సి వస్తుందని వాపోయారు. 18 నుంచి 20వ తేదీలోగా పోస్టాఫీసుల్లో ఇచ్చేవారని.. నవంబర్ 25వ తేదీ వచ్చినా ఇంకా డబ్బులు ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఫోన్ ట్యాపింగ్ కేసు..

తిరుపతన్న బెయిల్ పిటిషన్ 18కి వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో పోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపిందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో అరెస్ట

రాజ్యసభ రేసులో కూటమి కీలక నేతలు

మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి.. మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశం

దాదాపు ఖరారైనట్టు చెబుతున్న నేతలు

మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ

జనసేన నుంచి నాగబాబుకు అవకాశం??

అమరావతి, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ కూటమి నేతల్లో రాజ్యసభ రేస్ మొదలైంది. ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన స్థానాలకు ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేసింది ఎలక్షన్ కమిషన్. దాంతో, కూటమి పార్టీల మధ్య వేడి రాజుకుంది. మరి, మూడు సీట్లను సమానంగా ముగ్గురూ పంచుకుంటారా? లేక లెక్కల ప్రకారం ముందుకెళ్తారా?. అసలు, రాజ్యసభ రేస్‌లో ఎవరున్నారు?. ఏ పార్టీ నుంచి ఎవరు సీటు ఆశిస్తున్నారనేది హాట్ టాపిక్ గా మారింది..ఏపీలో రాజ్యసభ రేస్ ఉత్కంఠ రేపుతోంది. రాజ్యసభ సభ్యత్వం కోసం పోటీపడుతున్నారు కూటమి నేతలు.. అయితే, మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి దాదాపు ఖరారైనట్టు చెబుతున్నారు.. మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశం ఉందని.. మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ ఉందని అంటున్నారు. ఇక.. టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్, కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నట్టు సమాచారం..! అలాగే, జనసేన నుంచి నాగబాబు.. బీజేపీ నుంచి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రేస్‌లో ఉన్నట్టు చెబుతున్నారు.అయితే.. ఖాళీ అయిన మూడు స్థానాల్లో రెండింటికి నాలుగేళ్ల చొప్పున పదవీకాలం ఉండగా.. ఒక్కదానికి మాత్రం కేవలం రెండేళ్ల టర్మ్ మాత్రమే మిగులుంది. దాంతో, నాలుగేళ్లు పదవీకాలం ఉన్న సీట్ల కోసమే పోటీ ఎక్కువగా కనిపిస్తోంది. నాలుగేళ్ల టర్మ్ ఉన్న సీట్లలో ఒకటి టీడీపీకి ఖరారైందట. రీసెంట్‌గా రాజ్యసభకు రాజీనామా చేసిన బీద మస్తాన్‌రావే.. మళ్లీ ఈ సీటును దక్కించుకోబోతున్నట్టు సమాచారం.నాలుగేళ్ల టర్మ్ ఉన్న రెండో సీటు కోసం విపరీతమైన పోటీ నడుస్తోంది. ఈ సీటును జనసేనకు ఇస్తే మెగా బ్రదర్ నాగబాబుకు అవకాశం ఇవ్వొచ్చని టాక్. ఒకవేళ రెండేళ్ల టర్మ్ సీటును గాని జనసేనకు కేటాయిస్తే మాత్రం నాగబాబు తప్పుకోవచ్చనే మాట వినిపిస్తోంది. ఇక, బీజేపీ నుంచి మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేరు ప్రచారంలో ఉంది. కిరణ్‌కు బీజేపీ అధిష్టానం హామీ ఇచ్చిందని.. కచ్చితంగా సీటు దక్కొచ్చని అంటున్నారు. ఇక, టీడీపీ నుంచి సీనియర్ లీడర్లు కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నారు. కాకినాడకు చెందిన సానా సతీష్ కూడా పోటీలో ఉన్నట్టు తెలుస్తోంది. నామినేషన్లకు ఇంకా మూడ్రోజులు మాత్రమే టైముంది. ఈనెల 30లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. మరి, మూడు సీట్లను మూడు పార్టీలూ సమానంగా పంచుకుంటాయా? లేక లెక్క మారుతుందా?. మరో మూడ్రోజుల్లో తేలిపోనుంది. గతంలో 2014 ఎన్నికల తర్వాత ఏపీలో బీజేపీతో కలిసి అధికారం పంచుకున్నప్పుడు ఆ పార్టీకి రెండు రాజ్యసభ సీట్లను ఇచ్చింది.. అనే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం జనసేనకు ఏపీ అసెంబ్లీ, మండలితో పాటు లోక్‌సభలో కూడా ప్రాతినిధ్యం ఉంది. రాజ్యసభలో కూడా ఆ పార్టీ అడుగు పెడితే మొత్తం అన్ని చట్టసభల్లో జనసేన ఖాతా తెరచినట్లవుతుంది. జనసేనతో పాటు టీడీపీకి కూడా ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. ఈ మూడు రాజ్యసభ బెర్త్‌లు ఏ పార్టీ ఖాతాలో వెళతాయి.. అదృష్ట జాతకులు ఎవరౌతారు అనేదే అత్యంత ఆసక్తికరం.అయితే, గత కొన్నేళ్లుగా రాజ్యసభలో టీడీపీ ప్రాతినిధ్యం కోల్పోయింది. దీంతో తిరిగి పూర్వ వైభవం దిశగా ప్రస్తుతం అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ముగ్గురు వైఎస్ఆర్సీపీ సభ్యులు రాజీనామా చేయడంతో ఏర్పడ్డ మూడు ఖాళీల విషయంలో సీఎం చంద్రబాబు నిర్ణయం ఎలా ఉండబోతుంది అనేది.. ఆసక్తికరంగా మారింది. ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా 164 సీట్లలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం వైఎస్ఆర్సీపీకి ఉన్న ఎమ్మెల్యేలు 11 మంది మాత్రమే. దీంతో ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచేందుకు కూడా అవకాశం లేదు.. దీంతో ముమ్మందు ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానాలన్నీ టీడీపీ కూటమికే దక్కనున్నాయి.

గంజాయి విక్రయిస్తే పథకాలు కట్

ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం

గంజాయి నిర్మూలనకు సరికొత్త వ్యూహం

నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ కు ఈగల్ గా నామకరణం

అమరావతి, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): గంజాయి విక్రయాలకు చెక్ పెట్టేందుకు ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. గంజాయి అమ్మే వారి కుటుంబాలకు సంక్షేమ పథకాలు నిలిపివేయాలని నిర్ణయించింది. నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ బుధవారం భేటీ అయ్యింది. ఈ భేటీలో మంత్రి లోకేశ్ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. అలాగే యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు ఈగల్ అని పేరు పెట్టినట్లు తెలిపారు. పాఠశాలలు, కాలేజీలు, సచివాలయాల పరిధిలో 10 మందితో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈగల్ కమిటీల్లో మహిళా సంఘాలు, ఆశా వర్కర్లలను భాగస్వామ్యం చేయాలని సూచించారు.అమరావతి సచివాలయంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన బుధవారం ఏపీ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ పేరును 'ఈగల్'గా మార్చడంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. టాస్క్ ఫోర్స్ విధివిధానాలతో పాటు కీలక నిర్ణయాల దిశగా సబ్ కమిటీ సమాలోచనలు జరిపింది. గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై జరిగిన మంత్రుల కమిటీ భేటీలో మంత్రి నారా లోకేశ్, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రులు సంధ్యారాణి, కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ కట్టడి చేయడంతోపాటు బాధితులను ఆ వ్యసనం నుంచి బయటపడేయడం, గంజాయి సాగు, మత్తుపదార్థాల విక్రేతల మీద కఠిన చర్యలు తీసుకోవడంపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాల అమలుకు యాంటీ నార్కోటిక్స్ ?టాస్క్?ఫోర్స్?ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఈ టాస్క్?ఫోర్స్ ?విధివిధానాలతోపాటు మరికొన్ని కీలక నిర్ణయాలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని మంత్రులు నిర్ణయించారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టేందుకు పోలీసులు స్మార్ట్ వర్క్ చేస్తున్నారు. అటవీ ప్రాంతాల్లో సాగు చేస్తున్న గంజాయిని అరికట్టేందుకు టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. డ్రోన్ల సాయంతో గంజాయి సాగుదారుల ఆట కట్టిస్తున్నారు. డ్రోన్ల సాయంతో గంజాయి పంటను గుర్తించి ధ్వంసం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో డ్రోన్లతో గంజాయి సాగును అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాలో 3. 55 ఎకరాల్లో సాగుచేస్తున్న గంజాయిని డ్రోన్ల సాయంతో గుర్తించి ధ్వంసం చేశారు. మూడు అడుగుల ఎత్తు మేర పెరిగిన గంజాయి మొక్కలను కనిపెట్టేలా డ్రోన్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు.డ్రోన్లలో హై డెఫినీషన్ ఫొటోలు తీసే మల్టీ స్పెక్ట్రల్ కెమెరాలను ఉపయోగిస్తున్నారు. గంజాయి మొక్కలను గుర్తించేందుకు నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో గూగుల్ సహాయం తీసుకుని గంజాయి సాగును గుర్తించనుంది. గంజాయిని సమూలంగా ధ్వంసం చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని అధికారులు తెలిపారు.

ఎర్ర చందనం.. సింగిల్ విండో!

కస్టోడియన్‌గా ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ

కేంద్రానికి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి

అమరావతి, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని, దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే 'ఈ-వేలం'లో మెరుగైన ఫలితాలు వస్తాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్‌కు తెలియచేశారు. దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న పవన్ కళ్యాణ్ బుధవారం ఉదయం భూపేంద్ర యాదవ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న విధానాల మీద కేంద్ర మంత్రితో చర్చించారు. బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇటీవల ప్రతిపాదించిన ప్రకారం ఎర్రచందనం అమ్మకం, ఎగుమతి చేసే విషయంలో సింగిల్ విండో విధానం ఉంటే మేలు జరుగుతుందని, ఈ విధానానికి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కస్టోడియన్ గా వ్యవహరిస్తుందని ఈ ప్రతిపాదనను కేంద్రం పరిశీలించాలని పవన్ కోరారు. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎర్రచందనం గ్రేడింగ్, వేలం, ఎగుమతి సాగిస్తుంది. తద్వారా ఈ-వేలం ద్వారా రెవెన్యూ పెరుగుతుందన్నారు. ఎర్రచందనం అరుదైన వృక్ష సంపద అని ఆంధ్రప్రదేశ్ అటవీ ప్రాంతంలోనే పెరుగుతుంది. ఈ క్రమంలో కేంద్రం నిబంధనలను సవరించి ఆంధ్రప్రదేశ్ వెలుపల పట్టుబడిన ఎర్రచందనం సైతం సింగిల్ విండో వేలంలో భాగంగా కస్టోడియన్‌గా ఉండే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

మెగా డీఎస్సీకి సిలబస్ నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అప్‌డేట్ చదివేందుకు మరింత సమయం

అమరావతి, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): మెగా డీఎస్సీ కోసం అభ్యర్థులు కళ్లలో వత్తులు వేసుకొని మరీ ఎదురు చూస్తున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు వస్తోందా అని వెయిట్ చేస్తున్నారు. క్యాండెట్స్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అప్‌డేట్ ఇచ్చింది. బుధవారం మెగా డీఎస్సీకి సంబంధించిన సిలబస్ నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటన చేసింది. ఉద్యోగం కోసం చదివేందుకు మరింత సమయం దొరికిందని అభ్యర్థులు తెగ సంబర పడుతున్నారు.

యువతకు ఉద్యోగాల కల్పనే
స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్

అమరావతి, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్ బుధవారం నాడు సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, ప్రీ ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు. బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు. సెన్సస్ పూర్తయిన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా ఎనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తిస్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే వారికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్ డాటాను లింక్డ్ ఇన్, నౌకరీ. కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే ఆయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయమని మంత్రి తెలిపారు.

విజయ్‌పాల్‌ను కోర్టులో
ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు

ఒంగోలు జీజీహెచ్‌లో విజయపాల్‌కు వైద్య పరీక్షలు

అమరావతి, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): ప్రస్తుత ఉపసభాపతి రఘురామకృష్ణంరాజును అక్రమంగా అరెస్టు చేసి.. థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కేసులో సీఐడీ రిటైర్డ్ ఏఎస్పీ విజయపాల్‌ను మంగళవారం రాత్రి ఒంగోలు ఎస్పీ దామోదర్ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మరి కాసేపట్లో ఒంగోలు జీజీహెచ్‌లో విజయపాల్‌కు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. అనంతరం గుంటూరు కోర్టులో హాజరుపరిచేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. రిమాండ్ రిపోర్ట్ తయారు చేస్తున్నారు. రిమాండ్ రిపోర్ట్ పూర్తయిన తరువాత ఆయనను గుంటూరుకు తరలించనున్నారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల తరువాత గుంటూరుకు తరలించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా రఘురామ కేసులో మంగళవారం విజయపాల్ ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం రాత్రి 9 గంటలకు అరెస్టు చేసినట్లు ఎస్పీ దామోదర్ ప్రకటించారు. రాత్రి నుంచి ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో విజయపాల్ ఉన్నారు. కాగా మాజీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజును కస్టడీలో హింసించిన కేసులో రిటైర్డ్ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిలు నిరాకరించడం, విచారణకు ఏమాత్రం సహకరించకపోవడంతో మంగళవారం రాత్రి ఆయనను అరెస్టు చేశారు. దర్యాప్తు అధికారి, ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఈ విషయాన్ని ప్రకటించారు. విజయ్‌పాల్‌ను భారీ భద్రత మధ్య ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్‌కు తరలించారు. బుధవారం ఉదయం గుంటూరుకు తీసుకెళ్లనున్నారు. కస్టోడియల్ టార్చర్‌పై రఘురామ ఫిర్యాదు మేరకు గుంటూరు నగరంపాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రభుత్వం ప్రకాశం జిల్లా ఎస్పీని విచారణాధికారిగా నియమించింది. ఈనెల 13వ తేదీన పోలీసులు విజయ్‌పాల్‌ను ఈ కేసులో ప్రశ్నించారు. 'తెలియదు... గుర్తులేదు... మరిచిపోయా' అనే సమాధానాలు ఇస్తూ ఆయన విచారణకు సహకరించకుండా మొండికేశారు. మంగళవారం మరోమారు విజయ్‌పాల్‌ను ఒంగోలులోని ఎస్పీ కార్యాలయానికి పిలిపించి ప్రశ్నించారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 దాకా ఈ ప్రక్రియ కొనసాగింది. విచారణ అధికారిగా ఉన్న ఎస్పీ ఏఆర్ దామోదర్ సాయంత్రం 6 గంటలకు స్వయంగా రంగంలోకి దిగారు. రఘురామకృష్ణరాజును అంతమొందించేందుకు కుట్ర పన్నారా? దీని వెనుక ఎవరు ఉన్నారు? కస్టడీలో ఆయనను ఎందుకు హింసించారు? మీరు కొట్టకుంటే ఆయన కాలికి గాయాలు ఎలా అయ్యాయి? ఎవరి ఆదేశాల మేరకు రఘురామను కొట్టారు? కేసు నమోదు చేసిన గంటల వ్యవధిలోనే ఆయనను అరెస్టు చేయడంలో ఆంతర్యం ఏమిటి? కనీసం నోటీసు కూడా ఎందుకు ఇవ్వలేదు? హైదరాబాద్‌లో అరెస్టు చేసిన తర్వాత న్యాయమూర్తి ఎదుట హాజరుపరచకుండా ఎందుకు సీఐడీ కార్యాలయంలో నిర్బంధించారు? నిబంధనలు పాటించకపోవడానికి కారణమేమిటి? ఇలా అనేక కోణాల్లో విజయ్‌పాల్‌ను ప్రశ్నించారు. కానీ... ఆయన దేనికీ సరైన సమాధానాలు ఇవ్వలేదని తెలిసింది. పోలీసులు సేకరించిన ఆధారాలను ఆయన ముందుంచి ప్రశ్నించి... కొంత సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది. రాత్రి 9 గంటల వరకు విచారణ జరిపిన తర్వాత... ఆయనను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. విచారణలో పోలీసులు అనేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఎస్పీ కార్యాలయంలో ప్రధాన ద్వారం నుంచి విచారణ జరిపిన గెలాక్సీ భవన్ వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోకి ఇతరులెవ్వరూ రాకుండా చర్యలు తీసుకున్నారు. అరెస్టు నుంచి తప్పించుకునేందుకు విజయ్‌పాల్ విశ్వప్రయత్నం చేశారు. హైకోర్టులో ఆయనకు చుక్కెదురు కావడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించడం గమనార్హం. ముందస్తు బెయిల్ కోసం విజయ్‌పాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. దీంతో... ఆయన అరెస్టుకు మార్గం సుగమమైంది. 2021 మే నెలలో సీఐడీ అధికారులు కస్టడీకి తీసుకొని చిత్రహింసలకు గురిచేసి, హత్యాయత్నం చేశారని ఈ ఏడాది జూలైలో రఘురామ రాజు ఫిర్యాదు చేశారు. దీనిపై గుంటూరు నగరంపాలెం స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్, ఇంటెలిజెన్స్ చీఫ్ ఆంజనేయులు, సీఐడీ ఏఎస్పీ విజయ్‌పాల్, అప్పటి సీఎం జగన్, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ప్రభావ తి, మరి కొంతమందిని నిందితులుగా చేర్చారు.

52 లక్షల టీడీపీ సభ్యత్వాల నమోదు

లోకేశ్‌ను అభినందించిన చంద్రబాబు

అమరావతి, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే 52 లక్షల టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయించడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను అభినందించారు. సభ్యత్వ నమోదులో తొలి 10 స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి వారి కష్టానికి తగిన గుర్తింపును ఇచ్చామని అన్నారు. సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామని చెప్పామని, చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. ఇక, కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకువచ్చామని చంద్రబాబు వెల్లడించారు. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. త్వరలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికలు ఉన్నాయని... ఈ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కార్యకర్తలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ పైకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

పీవీ సునీల్ కుమార్‌కు లుక్‌ఔట్ నోటీసులు ఇవ్వాలి

ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

ఢిల్లీ,నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): తనను కస్టోడియల్ టార్చర్ చేసిన సీఐడీ మాజీ ఏఎస్పీ విజయ్ పాల్ అరెస్టుపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పందించారు. విజయ్ పాల్‌ను అరెస్ట్ చేయడం చాలా సంతోషంగా అనిపించిందని రఘురామ తెలిపారు. రిటైర్డ్ ఏఎస్పీ విజయ్ పాల్ ఎన్నో దందాలు చేశారని, నేడు ఆయన పాపం పండిందని డిప్యూటీ స్పీకర్ అన్నారు. తనను టార్చర్ చేసిన కేసులో పోలీసులు ఎన్ని ప్రశ్నలు అడిగినా విజయ్ పాల్ తెలియదని క్రిమినల్లాగా సమాధానాలు చెప్తున్నారని ఆయన మండిపడ్డారు. కాగా, రఘురామ కేసులో నిన్న(మంగళవారం) ఒంగోలు పోలీసులు విజయ్ పాల్‌ను అరెస్టు చేశారు. కస్టోడియల్ టార్చర్‌లో అసలు కుట్రదారు ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ అని రఘురామ చెప్పారు. అందరూ కలిసి కుట్ర చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని శిక్షించడంలో ఇప్పటికే చాలా ఆలస్యమైందని రఘురామ అన్నారు. ప్రధాన నిందితుడు పీవీ సునీల్ కుమార్.. తులసి వనంలో గంజాయి మొక్కలాంటి వ్యక్తని ఆయన ధ్వజమెత్తారు. పీవీ సునీల్ కుమార్‌కి లుక్ ఔట్ నోటీసులు ఇవ్వాలని రఘురామ కోరారు. అతను దేశం విడిచి పారిపోకుండా చూడాల్సిన బాధ్యత ఏపీ పోలీసులపై ఉందని అన్నారు. సునీల్ కుమార్, విజయ్ పాల్ అంతా ఓ ముఠా అని మండిపడ్డారు రఘురామ. తనను టార్చర్ చేసిన వారికి న్యాయస్థానంలో తప్పకుండా శిక్షపడుతుందనే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. కస్టోడియల్ టార్చర్ కేసులో ఏ-5గా సూపరింటెండెంట్ ప్రభావతి పేరును ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసినట్లు రఘురామ చెప్పారు. ఆమె మెడికల్ రిపోర్ట్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిందని ఆయన తెలిపారు. ఈ కేసులో అందరినీ శిక్షించడానికి ఎక్కువ సమయం పట్టదని భావిస్తున్నట్లు చెప్పారు. కాగా, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన చెప్పారు. అలాగే ఇవాళ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని కలుస్తున్నట్లు చెప్పుకొచ్చారు. మరోవైపు ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ సైతం కోరినట్లు రఘురామ తెలిపారు.

జమ్మలమడుగులో కొనసాగుతున్న ఉద్రిక్తత

కడప జిల్లా, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): జమ్మలమడుగులో నియోజకవర్గ పరిధిలో ఉద్రిక్తత కొనసాగుతోంది. ఆర్టీపీపీ నుంచి ఫ్లైయాస్ పౌడర్ తాడిపత్రికి తరలించే విషయంలో జేసీ బ్రదర్స్.. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వర్గాల మధ్య వివాదం నడుస్తోంది. రెండు రోజులుగా ఇరు వర్గల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఆ చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. అటు తాడిపత్రి నుంచి జేసీ వర్గీయులు మళ్లీ వస్తున్నారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్తగా పోలీసు బలగాలు మొహరించాయి. అనంత పురం, కడప జిల్లా బోర్డర్ అయిన కొండాపురం మండలంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. కాగా జేసీ దివాకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి.. ఇద్దరూ కూటమి నేతలే కావడం విశేషం. జేసీ దివాకర్‌రెడ్డి తాడిపత్రికి చెందిన టీడీపీ నాయకుడు, ఆదినారాయణరెడ్డి బీజేపీ ఎమ్మెల్యే. వీళ్లిద్దరి మధ్య ఫ్లైయాష్ తరలింపునకు సంబంధించిన ఒప్పందంపై విభేదాలు తలెత్తాయి. జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోకి ఆర్టీపీపీ వస్తుంది. దీంతో తమ నియోజకవర్గంలో ఏం జరిగినా తమ కనుసన్నల్లోనే జరగాలని ఆదినారాయణరెడ్డి భావిస్తున్నారు.

ఆకర్షణీయమైన వేదికలుగా పర్యాటక కేంద్రాలు

సాహస జల క్రీడల కోసం అభివృద్ధికి అడుగులు

34 జలవనరుల్లో స్పీడ్, హౌస్‌బోట్లు ఏర్పాటుకు చర్యలు

హైదరాబాద్, నవంబర్ 27(ఋషి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని నదుల బ్యాక్‌వాటర్లు, రిజర్వాయర్లు, చెరువులను సాహస జల క్రీడల కోసం ఆకర్షణీయమైన వేదికలుగా మారుస్తున్నట్లు పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రకటించింది.ఈ లక్ష్యంతో, 34 జలవనరులను బోటు షికారు సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటోంది.ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య విధానంలో (పీపీపీ) ఈ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం.మొదటగా, హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్, సోమశిలలోని కృష్ణా నది బ్యాక్‌వాటర్‌లలో సరికొత్త బోటింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు సమాచారం. ఈ రెండు ప్రదేశాల్లో టెండర్ల ప్రక్రియ ముగిసిన తర్వాత, ప్రైవేటు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నారు.డిసెంబరు 4నుంచి స్పీడ్ బోట్లు, ఇతర సాహస జలక్రీడలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు పర్యాటక అభివృద్ధి స

లోక్‌సభలో 'అదానీ' లొల్లి

మోదీ సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి

కేంద్రాన్ని డిమాండ్ చేసిన ప్రతిపక్షాలు

సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ

అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్

కఠినమైన చట్టాలు తేవాలన్న అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడిరది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించా రు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెర్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండిరగ్ కమిటీ దృష్టిపెడుతుందని అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియా లో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటో రియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదం టూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరి స్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు. ఈ సమస్యను పార్లమెంటు స్టాండిరగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని కోరుకుం టున్నానని వైష్ణవ్ తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అసభ్యక రమైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు.

ఐఐటీ బాంబే విద్యార్థి అరెస్టు

అతని ఎకౌంట్ నుంచి రూ.7.29 లక్షలు మాయం

ముంబై, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): ఐఐటీ ముంబై విద్యార్థి దారుణంగా మోసపోయాడు. అతని వద్ద నుంచి డిజిటల్ అరెస్టుతో రూ.7.29 లక్షలు కాజేశారు. ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెబుతూ ఓ వ్యక్తి అతన్ని బెదిరించాడు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల్లో డిజిటల్ అరెస్టులు ఎక్కువగా జరుగుతున్న విషయం తెలిసిందే. వివరాల్లోకి వెళ్తే.. ఈ ఏడాది జూలైలో ఓ గుర్తు తెలియని నెంబర్ నుంచి 25 ఏళ్ల స్టూడెంట్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ట్రాయ్ ఆఫీసు నుంచి కాల్ చేస్తున్నామని, మొబైల్ నెంబర్‌పై 17 ఫిర్యాదులు ఉన్నాయని అతను బెదిరించాడు. అయితే నెంబర్‌ను డీయాక్టివేట్ చేయకుండా ఉండేందుకు .. పోలీసుల నుంచి ఎన్వోసీ సర్టిఫికేట్ అవసరం ఉంటుందని ఆ ఉద్యోగి స్టూడెంట్‌కు చెప్పాడు. ఫోన్ కాల్‌ను సైబర్ క్రైం బ్రాంచ్ పోలీసులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు అతను చెప్పాడు. ఆ తర్వాత వాట్సాప్ కాల్‌లో ఓ వ్యక్తి పోలీసు ఆఫీసర్ దుస్తుల్లో కనిపించాడు. బాధితుడి ఆధార్ నెంబర్ అడిగాడతను. ఆ నెంబర్ నుంచి మనీల్యాండరింగ్ జరుగుతున్నట్లు ఆరోపించాడు. యూపీఐ ద్వారా 29 వేలు ట్రాన్స్‌ఫర్ చేసేలా విద్యార్థిని వత్తిడి చేశాడు. ఆ తర్వాత డిజిటల్ అరెస్టు చేసిన విద్యార్థిని ఎవరితో కాంటాక్టు కాకుండా చేశాడు. తర్వాత రోజు ఫోన్ చేసి మరిన్ని డబ్బులు డిమాండ్ చేశాడు. ఆ సమయంలో బాధితుడు తన బ్యాంక్ వివరాలను వెల్లడించాడు. అప్పుడు అతని అకౌంట్ నుంచి ఏడు లక్షలు కాజేశారు. డబ్బులు తీసుకున్న తర్వాత.. ఇక ఎటువంటి అరెస్టులు ఉండవని స్టూడెంట్‌కు నిందితుడు భరోసా ఇచ్చాడు. డిజిటల్ అరెస్టు గురించి ఆన్‌లైన్‌లో తెలుసుకున్న తర్వాత.. ఆ విద్యార్థి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సీరియల్ కిల్లర్ అరెస్టు

దేశవ్యాప్తంగా రైళ్లలో ప్రయాణించి వరుస హత్యలు చేస్తున్న ఓ సీరియల్ కిల్లర్‌ను గుజరాత్‌లోని వల్సాద్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు.వల్సాద్ ఎస్పీ డాక్టర్ కరణ్‌రాజ్ సింగ్ వాఘేలా నిందితుడి వివరాలను వెల్లడించారు. భోలో కరమ్‌వీర్ జాట్ అనే ఈ నిందితుడు హర్యానాకు చెందినవాడిగా గుర్తించారు. గతంలో రాజస్థాన్, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్‌లలో అనేక నేరాలకు పాల్పడ్డ అతను ఇటీవల రైల్వేలో సీరియల్ కిల్లర్‌గా మారాడు. 35 రోజుల వ్యవధిలో ఐదు రాష్ట్రాల్లో ఐదు హత్యలు చేసి పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటున్నాడు.కరమ్‌వీర్ సాధారణంగా రైళ్లలోని లాస్ట్ భోగీలో ఉండే వికలాంగుల కంపార్ట్‌మెంట్‌లో ఎక్కుతాడు. అక్కడ ప్రయాణికులపై అత్యాచారాలు, హత్యలు, దోపిడీలకు పాల్పడుతుంటారని పోలీసులు తెలిపారు. గత ఆదివారం సికింద్రాబాద్‌లోని ఓ రైలులో వికలాంగుల పెట్టెలో ఒక మహిళ మృతదేహం కనబడింది. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. వల్సాద్ పోలీసులు అందించిన సమాచారంతో సికింద్రాబాద్ జీఆర్పీ అధికారులు నిందితుడి గురించి కీలక ఆధారాలను సేకరించారు. వల్సాద్ పోలీసులు అరెస్టు చేసిన కరమ్‌వీర్‌ను విచారించగా, సికింద్రాబాద్ హత్యను తానే చేసినట్టు ఒప్పుకున్నాడు. ఈ ఘటనలు దేశంలోని రైల్వే భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. సీరియల్ కిల్లర్ కేవలం 35 రోజుల్లో ఐదు హత్యలు చేయడం తీవ్ర ఆందోళన కలిగించింది.

ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుందగా.. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు. సింథటిక్ ఎపర్చర్ రాడార్, ఆల్ట్రావైలెట్ ఇమేజింగ్ సిస్టమ్ తదితర అత్యాధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో శుక్రుడి వాతావరణంపై పరిశోధన జరుపనున్నది. దట్టమైన కార్బన్‌డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్యకలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్-3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్-4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, రాతి నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే.. 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగలుగనున్నట్లు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రెడ్ ప్లానెట్ చుట్టూ పరిభ్రమించడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నించనున్నట్లు పేర్కొన్నారు. మార్స్ మిషన్‌లో ఓ ఉపగ్రహాన్ని అంగారకుడి కక్ష్యలో ఉంచడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఆ గ్రహంపై మరింత లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అలాగే, గగన్‌యాన్‌లో కీలకమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. తొలిసారిగా గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఆస్ట్రోనాట్స్‌ని అంతరిక్షంలోకి తీసుకువెళ్లనున్నది. రాబోయే రెండేళ్లలో మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4ని భాగంగా వాతావరణ, సముద్రంపై పరిశోధనలను మెరుగుపరిచేందుకు కొత్త సెన్సార్లతు ఉపగ్రహాలను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4 సిరీస్‌లో భాగంగా ప్రయోగించనున్న కొత్త సెన్సార్లు, ఉపగ్రహాలపై చర్చలు జరుపుతున్నామన్నారు. ఇక తొలిసారిగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలకు సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది ఐఎస్ఎస్ కంటే చిన్నగా ఉంటుంది. ఇస్రో స్పేస్ సెంటర్‌లో ఐదు మాడ్యూల్స్ ఉంటాయి. తొలి మాడ్యూల్ 2028లో ప్రారంభించనున్నారు. పూర్తి స్టేషన్ నిర్మాణం 2035 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా కాల్పుల విరమణ

ఒప్పందాన్ని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు బైడెన్

న్యూఢిల్లీ, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కాల్పుల విషయంలో కీలకమైన పరిణామం చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం హెజ్‌బొల్లాతో కాల్పుల విరమణపై అంగీకారం కుదుర్చుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో ప్రకటించారు. 'ఇదొక శుభవార్త. నేను ఇజ్రాయెల్, లెబనాన్ నాయకులతో మాట్లాడాను. టెల్‌అవీవ్-హెజ్‌బొల్లాల మధ్య ఉత్కంఠభరిత పరిస్థితులకు ముగింపు చేకూర్చేందుకు అమెరికా చేసిన ప్రయత్నాలను వారు సమర్థించారు. ఇది ఒక మంచి అడుగు" అని బైడెన్ తెలిపారు.ఇక ఈ పరిణామంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా స్పందిస్తూ, ఈ ఒప్పందం ఎంతకాలం అమలులో ఉంటుందనేది లెబనాన్ వైఖరిపై ఆధారపడి ఉంటుందని అన్నారు. 'మేము ఒప్పందానికి కట్టుబడి ఉంటాం. కానీ ఉల్లంఘనల జరిగితే తగిన ప్రతిస్పందన ఇస్తాం. విజయం సాధించే వరకు మేము ఏకంగా పోరాటం కొనసాగిస్తాం" అని నెతన్యాహు స్పష్టం చేశారు.

ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ ఆస్పత్రి ఘటన..

మెడికల్ ఆఫీసర్ తొలగింపు

లక్నో, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో పది మంది శిశువులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ ఘటనపై ఆ రాష్ట్ర సర్కారు చర్యలు తీసుకున్నది. ఝాన్సీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర సింగ్ సెంగార్‌ను తొలగించారు. ఆ కాలేజీకి చెందిన మరో ముగ్గురు సిబ్బందిని సస్పెండ్ చేశారు. నవంబర్ 15వ తేదీ జరిగిన ప్రమాదానికి చెందిన నివేదికను నలుగురు సభ్యుల కమిటీ ఇచ్చింది. డిప్యూటీ సీఎం బ్రజేశ్ ఠాక్ ఈ చర్యలు తీసుకున్నారు. ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ బాధ్యతలు ఆయనే చూసుకుంటున్నారు. కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా మహారాణి లక్ష్మీ భాయ్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను తొలగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వేటుకు గురైన ముగ్గురు సిబ్బందిలో.. ఓ చీఫ్ సూపరింటెండెంట్, జూనియర్ ఇంజినీర్, వార్డు నర్సు ఉన్నారు.

వరంగల్ జిల్లాలో జడ్పీల గందరగోళానికి తెర

అర్బన్, రూరల్ జిల్లా పరిషత్తుల్లో మార్పులు.. జడ్పీల ఏర్పాటు

స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

వరంగల్, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలు ఏర్పాటు చేయగా.. ఆ తరువాత కొంత కాలానికి మండలాల మార్పులు, చేర్పులతో వాటి పేర్లు హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా మార్చిన విషయం తెలిసిందే. కానీ జడ్పీల్లో మార్పులు చేయకపోవడంతో ఇన్ని రోజులు హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గా కొనసాగింది. దీంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులతో పాటు ఆఫీసర్లలో కూడా గందరగోళం నెలకొంది. ఇప్పటికే జిల్లా ప్రజా పరిషత్తు పాలకవర్గాల గడువు ముగిసిపోవడం, తొందర్లోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించనున్న తరుణంలో ప్రభుత్వం మారిన మండలాల పరిధిలోనే హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాత్రి జీవో ఎంఎస్ నెంబర్ 68ను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2016లో జిల్లాల పునర్విభజన చేపట్టింది. ఇందులో ఉమ్మడి వరంగల్ ను మొదట ఐదు జిల్లాలుగా విభజించింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఏర్పాటు చేయగా.. 2019లో మరోసారి జిల్లాల పునర్విభజన చేపట్టి ములుగు జిల్లాను కూడా ఏర్పాటు చేసింది. ఉమ్మడి వరంగల్ లో ఆరు జిల్లాలు ఏర్పాటయ్యాయి. ఇదిలాఉంటే వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల ఏర్పాటు సమయంలోనే కొంత అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రెండు జిల్లాలను ఒకటిగా చేయాలనే డిమాండ్లు వినిపించాయి. కానీ ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల పేరునైనా మార్చాలనే వాదనలు వినిపించాయి.దీంతో 2021 జూన్ లో హనుమకొండలో నిర్మించిన కలెక్టరేట్ ఓపెనింగ్ కోసం వచ్చిన అప్పటి సీఎం కేసీఆర్.. రెండు జిల్లాల పేరును మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 2021 ఆగస్టు 12న మండలాల మార్పులు, చేర్పులతో వరంగల్ అర్బన్ జిల్లాను హనుమకొండ జిల్లాగా, వరంగల్ రూరల్ జిల్లాను వరంగల్ జిల్లాగా మారుస్తూ ఆ వెంటనే ఉత్తర్వులు కూడా ఇచ్చారు. కానీ మండలాలు మారినా జడ్పీల విభజన జరగకపోవడంతో హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గానే కొనసాగుతూ వచ్చాయి. దీంతో కొంతమేర గందరగోళం ఏర్పడింది.వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ రెండు జిల్లాల పరిధిలో మొత్తంగా 27 మండలాలు ఉన్నాయి. కాగా వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ నుంచి హనుమకొండ, వరంగల్ జిల్లాల ఏర్పాటు సమయంలో 14 మండలాలతో హనుమకొండ రెవెన్యూ జిల్లాగా ఏర్పాటైంది. 13 మండలాలతో వరంగల్ రూరల్ జిల్లా ఆవిర్భవించింది.కానీ అప్పటికే జిల్లా పరిషత్తు పాలక మండళ్లు కొనసాగుతుండగా, ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయకుండానే పాత పద్ధతిలోనే జడ్పీలను కొనసాగించింది. వాస్తవానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి హనుమకొండ జిల్లాలో వచ్చే రెండు మండలాలు, వరంగల్ జిల్లాకు చెందిన రెండు మండలాలను మినహాయించి ప్రత్యేకంగా 12 మండలాలతో హనుమకొండ, 11 మండలాలతో వరంగల్ జడ్పీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. హనుమకొండ జిల్లా పరిధిలో హనుమకొండ, కాజీపేట మండలాలు, వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, ఖిలావరంగల్ మండలాలు పూర్తిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నాయి. ఆ మండలాలు పోనూ హనుమకొండ జిల్లా పరిధిలో 12, వరంగల్ జిల్లా పరిధిలో 11 మండలాలు ఉన్నాయి. ఇప్పుడు అవే మండలాలలో జడ్పీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.దాని ప్రకారం హనుమకొండ జిల్లా పరిషత్తు పరిధిలో 12 మండలాలు ఉండగా.. అందులో ఐనవోలు, హసన్ పర్తి, ధర్మసాగర్, వేలేరు, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, శాయంపేట మండలాలు ఉన్నాయి. వరంగల్ జడ్పీ పరిధిలో 11 మండలాలు ఉండగా.. అందులో గీసుకొండ, సంగెం, వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, నర్సంపేట, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ మండలాలున్నాయి.

మోదీ నిర్ణయమే ఫైనల్

మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు

ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు

ముంబై, నవంబర్ 27 (ఋషి ప్రతినిధి): మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, రాష్ట్రపు అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన తనకు ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి నిర్ణయమైనా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిర్ణయమే తుది నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. బుధవారం థానేలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు."పోరాటం నా రక్తంలో ఉంది,"అని ఏక్‌నాథ్ చెప్పారు.మహాయుతి గెలుపు కోసం ఆయన పలు సంవత్సరాల పాటు కార్యకర్తగా పనిచేసినట్లు పేర్కొన్నారు."నేను ఒక కార్యకర్తగా పని చేసి ఒక కార్యకర్తలా చెప్పులు అరిగే లా తిరిగానని పేర్కొన్నారు"అని తెలిపారు. పార్టీకి వచ్చిన విజయం గురించి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు మహావికాస్ అఘాడీ కూటమిని తిరస్కరించిన విషయం మీద శిందే వ్యాఖ్యానించారు. "మా దృష్టిలో ముఖ్యమంత్రి అంటే ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తి," అని ఆయన చెప్పారు. తాను ఎప్పటికీ అధికారికంగా ఒక ముఖ్యమంత్రిగా ప్రవర్తించలేదని, ఒక సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య తిరిగానని చెప్పారు. ఆయన ఒక రైతు కుటుంబం నుండి వచ్చారని, పేదల కష్టాలను బాగా అర్థం చేసుకునే వ్యక్తిగా ఉన్నారని వెల్లడించారు. "జీవితంలో ఎన్నో అడ్డంకులు చూశాను," అని ఆయన తెలిపారు. మహారాష్ట్ర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, బాల్ థాక్రే ఆశయాలను కొనసాగించగలిగే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఆయనకు ప్రధాని మోదీ నుండి పూర్తిగా మద్దతు ఉంద'ని అన్నారు. ప్రమోషన్ల కోసం అనవసరంగా వార్తల్లో ఉండాలని నాకు

అభిరుచి లేదని స్పష్టం చేశారు. తన సహచర మంత్రులతో కలిసి తాను 24/7 పనిచేశామని, ఇకపై ముఖ్యమంత్రిగా ఎవరు నియమించబడతారో బీజేపీ హైకమాండ్‌నే నిర్ణయించాల్సి ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి పదవిపై మోదీ,అమిత్ షా వారు తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయమని, ఎవరైనా నిర్ణయం తీసుకున్నా, నేను అది అంగీకరించి, వారికోసం పనిచేస్తానని అన్నారు.

సీఎం పదవి దక్కకపోతే.. షిండే వర్గం ప్లాన్ బి!

మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా తేలలేదు. నాలుగు రోజులుగా ఈ అంశంపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. గత శాసనసభ గడువు

వెలుగులోకి వచ్చింది. సీఎం పదవి దక్కని పక్షంలో షిండే వర్గం ప్లాట్-బీని సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. షిండేని ముఖ్యమంత్రిని చేయకపోతే.. హోంశాఖ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసినట్లు సమాచారం. మంగళవారం అర్ధరాత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో షిండే వర్గం నేతలు జరిపిన సమావేశంలో ఈ డిమాండ్‌ను ప్రస్తావించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. దీంతోపాటు మరికొన్ని వార్తలు కూడా ప్రచారంలో ఉన్నాయి. రెండు రోజుల క్రితం దేవేంద్ర ఫడ్నవీస్‌కు జాతీయ స్థాయిలో కీలక పదవి వస్తుందని ప్రచారం జరిగింది. తాజాగా మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఫడ్నవీస్‌ను ముఖ్య మంత్రిని చేసి ఏక్‌నాథ్ షిండేను కేంద్రమంత్రిగా, ఆయన కుమారుడు శ్రీకాంత్ షిండేను మహారాష్ట్ర ఉ ప ముఖ్యమంత్రిగా చేస్తారని ప్రచారం జరుగుతున్నది. మరొక ఉప ముఖ్యమంత్రిగా అజిత్ పవార్‌ను ప్రతిపాదించినట్లు సమాచారం.

ప్రభుత్వ ఏర్పాటులో విఫలం: సంజయ్ రౌత్

శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ గడువు ముగిసినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి కూటమి విఫలమైందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను అమలు చేయాలన్నారు . 'అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి భారీ మెజారిటీ వచ్చింది. నవంబర్ 26వ తేదీతో శాసనసభ పదవీకాలం కూడా ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతోంది. ఇప్పటి వరకూ ముఖ్యమంత్రిని కూడా నిర్ణయించలేదు. మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అనే పరిస్థితి వచ్చినప్పుడు 26వ తేదీలోగా ప్రభుత్వం ఏర్పాటు చేయకపోతే రాష్ట్రపతి పాలన విధించాలి' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గానూ.. బీజేపీకి 132, శివసేనకు 57, ఎన్సీపీకి 41 స్థానాలు లభించాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి మార్గం సుగమం చేస్తూ ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే మంగళవారం రాజీనామా చేశారు. కొత్త ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టేవరకూ ఆపద్ధర్మంగా కొనసాగాలని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ షిండేను కోరారు.

కష్టపడింది వర్షం సినిమాకే

తమిళ బ్యూటీ త్రిష కృష్ణన్ వర్షం సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభాస్ కథానాయకుడిగా వచ్చిన ఈ చిత్రం 2004లో వచ్చి మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా త్రిషకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డు తెచ్చిపెట్టింది. అయితే తన కెరీర్‌లో ఇప్పటివరకు అత్యంత కష్టపడిన సినిమా అంటే వర్షం సినిమానే అని అంది ఈ భామ. రీసెంట్‌గా ఒక తమిళ అవార్డుల వేడుకలో పాల్గొన్న త్రిష కృష్ణన్ తన అమ్మ ఉమ కృష్ణన్‌తో హాజరైంది. అయితే అవార్డు తీసుకోవడానికి వేదికపైకి త్రిష వెళ్లగా.. యాంకర్ త్రిష అమ్మను అడుగుతూ.. త్రిష కృష్ణన్ తన కెరీర్‌లో ఏ సినిమాకు అత్యంత కష్టపడిందని అడుగుతుంది. దీనికి ఉమ కృష్ణన్ మాట్లాడుతూ.. త్రిష కెరీర్‌లో చాలా కష్టపడిన చిత్రం వర్షం. ఈ సినిమా కోసం 45 రోజులు వర్షంలోనే గడిపాం. ఇదంత చూసి ఈ సినిమా మానేసి చెన్నైకి వెళదాం అనుకున్నాం. కానీ ధైర్యంతో ముందుకు నడిచాం. ఈ సినిమా విడుదలయ్యాక మా కష్టం అంతా మర్చిపోయం. సినిమా చాలా పెద్ద హిట్ అయ్యింది. అని చెప్పగానే.. త్రిష కూడా అవును వర్షం సినిమాకే నేను చాలా కష్టపడ్డాను అంటూ చెప్పుకోచ్చింది. వర్షం సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది త్రిష. తెలుగులో నువ్వొస్తానంటే నేనొద్దంటానా, అతడు, పౌర్ణమి, స్టాలిన్, సైనికుడు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, కృష్ణ, బుజ్జిగాడు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో కలిసి విశ్వంభర అనే పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తుంది.

హాయ్.. నేను రానా దగ్గుబాటిలో శ్రీలీల, జొన్నలగడ్డ సందడి

టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గు బాటి కాంపౌండ్ నుంచి వస్తోన్న టాక్ షో ది రానా దగ్గుబాటి షో. హాయ్.. నేను రానా దగ్గుబాటి.. అవును ఇది ఒక షో. కానీ మీరంతా ఈ షో దేని గురించి ఆశ్చర్యపోతున్నారు. నాకింకా ఏం తెలియదు.. అంటూ రానా షేర్ చేసిన ఇంట్రో వీడియో ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా సెకండ్ ఎపిసోడ్ ప్రోమోను విడుదల చేశారు మేకర్స్. ఈ ఎపిసోడ్‌లో సిద్ధు జొన్నలగడ్డ, శ్రీలీల సందడి చేశారు. డీజే టిల్లు స్టైల్‌లో సిద్ధు, శ్రీలీల మధ్య వచ్చే ప్రోమో ఫన్‌గా సాగుతూ క్యూరియాసిటీ పెంచుతోంది. సరదా చిట్‌చాట్, ఆటపాటలతో ఎపిసోడ్ ఉండబోతున్నట్టు ప్రోమో హింట్ ఇచ్చేస్తుంది. ఈ ప్రోమోపై ఓ లుక్కేయండి మరీ. ఫుల్ ఎపిసోడ్ శనివారం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఫస్ట్ ఎపిసోడ్‌లో నాని, తేజ సజ్జా, ప్రియాంకా అరుళ్ మోహన్ గెస్టులుగా హాజరయ్యారు. టాక్ షో నెక్స్ట్ ఎపిసోడ్స్‌లో నాగచైతన్య, ఎస్ఎస్ రాజమౌళి, దుల్కర్ సల్మాన్, రాంగోపాల్ వర్మ, మీనాక్షి చౌదరి, రిషబ్ శెట్టి లాంటి స్టార్ సెలబ్రిటీలతో సందడిగా సాగనుంది.

సూర్య, రాంచరణ్ పేర్లు చెప్పిన డైరెక్టర్ నార్తన్

కన్నడ స్టార్ యాక్టర్ శివరాజ్‌కుమార్ హీరోగా నార్తన్ డైరెక్ట్ చేసిన బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. రీసెంట్‌గా ఈ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన భైరథి రణగల్‌తో మరో హిట్టందుకున్నాడు నార్తన్. కాగా ఈ టాలెంటెడ్ డైరెక్టర్ నెక్స్ట్ సినిమాపై చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. నా కొత్త ప్రాజెక్టు కేవీఎన్ ప్రొడక్షన్స్ తో చేయబోతున్నా. కానీ హీరోపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. లీడ్ రోల్ కోసం సూర్య, రాంచరణ్ పేర్లను పరిశీలిస్తున్నాం. కన్నడ యాక్టర్ పేరు కూడా ఉంది. హీరోను ఫైనల్ చేసిన తర్వాత ప్రొడక్షన్ హౌస్ నుంచి అధికారిక ప్రకటన చేస్తామని చెప్పాడు నార్తన్. రాంచరణ్ నార్తన్‌తో సినిమా చేయబోతున్నాడని చాలా కాలంగా పుకార్లు తెరపైకి వస్తున్నా.. ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. ఇప్పుడిక నార్తన్ టాలీవుడ్ యాక్టర్ రాంచరణ్ పేరు ప్రస్తావించడంలో దాదాపు ఈ ప్రాజెక్ట్‌లో ఫైనల్ అయిపోయినట్టేనని అభిమానులు తెగ ఎక్జయిట్ అవుతున్నారు. రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఆర్‌సీ 16 సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. మరోవైపు సూర్య ప్రస్తుతం కార్తీక్ సుబ్బరాజు, ఆర్జే బాలాజీ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో మరి ఇద్దరిలో ఏ యాక్టర్ ముందుగా నార్తన్‌కు డేట్స్ కేటాయిస్తాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

నయన దంపతులపై ధనుష్ దావా

లేడీ సూపర్ స్టార్ నయనతార.. తమిళ స్టార్ ధనుష్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న నయన్ డాక్యుమెంటరీ విషయంలో ధనుష్ వెనక్కి తగ్గడం లేదు. ఈ డాక్యుమెంటరీలో తన అనుమతి లేకుండా 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారంటూ రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ ఇప్పటికే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వ్యవహారంపై ధనుష్ కోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా నేను రౌడీనే సినిమా విజువల్స్‌ను వాడుకున్నారని ధనుష్ నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ మద్రాస్ హైకోర్టులో దావా వేసింది. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై కూడా దావా వేసింది. ధనుష్ పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం.. విచారణకు అంగీకరించింది.

కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు. ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నయనతారకు లీగల్ నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే ధనుష్‌ని లక్ష్యంగా చేసుకొని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. చట్టపరంగా తేల్చుకుంటానని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యవహారం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ధనుష్ కోర్టును ఆశ్రయించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

కాబోయే భర్తను పరిచయం చేసిన కీర్తి సురేష్

దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తన చిరకాల మిత్రుడు ఆంటోనీ తట్టిల్‌తో ఏడడుగులు వేయబోతున్నారంటూ తమిళ మీడియాతో పాటు ఇటు తెలుగులో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో కీర్తి తాజాగా కీలక ప్రకటన చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నిజం చేస్తూ.. తన బాయ్‌ఫ్రెండ్‌ను కీర్తి సురేశ్ తాజాగా పరిచయం చేశారు. ఆంటోని తట్టిల్‌తో 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇద్దరూ సూర్యుడివైపు చూస్తున్న ఓ అందమైన ఫొటోను పంచుకున్నారు. ట్వీట్‌కు లవ్ సింబల్‌తో అని క్యాప్షన్ పెట్టారు. ఈ ట్వీట్ చూసిన అభిమానులు, నెటిజన్లు కీర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆంటోనీ దుబాయ్‌కి చెందిన వ్యాపారవేత్త అని తెలిసింది. వీరిద్దరూ కలిసి ఒకే పాఠశాలలనే చదివినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ హైస్కూల్ ప్రేమికులు ఇప్పుడు వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. కాగా, డిసెంబర్ రెండో వారంలో డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుందని సమాచారం.

ప్రియాంకజైన్‌పై కేసు

బుల్లితెర నటి ప్రియాంక జైన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'జానకి కలగనలేదు..', 'మౌన రాగం' వంటి సీరియల్స్‌తో బాగా ఫేమస్ అయ్యింది. తన అందం, అభినయంతో తెలుగింటి బుల్లితెర ఆడియెన్స్ కు బాగా చేరువైంది. ఇదే క్రమంలో బిగ్ బాస్ తెలుగు సీజన్-7 లో అడుగు పెట్టింది. తన ఆట, మాట తీరుతో మెప్పించి ఏకంగా టాప్-5లో నిలిచింది. ప్రియాంక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్. తన ప్రియుడు, బుల్లితెర నటుడు శివకుమార్‌తో కలిసి తరచూ ప్రాంక్ వీడియోలు చేస్తూ సందడి చేస్తుంటుంది. ఈ బుల్లితెర నటి తాజాగా ఓ వివాదంలో చిక్కుకుంది. ప్రియాంక జైన్.. తన ప్రియుడు శివకుమార్‌తో కలిసి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అయితే, అక్కడ కూడా ఓ ప్రాంక్ వీడియో చేసి నెట్టింట విమర్శలపాలవుతున్నారు ఈ లవ్‌బర్డ్స్. తిరుమల మెట్ల మార్గంలో చిరుత సంచరించే ఏడో మైలు రాయి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద వీరిద్దరూ కలిసి రీల్స్ చేశారు. చిరుత వచ్చిందంటూ ఫేక్ ఆడియో పెట్టి అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ వీడియోని తిరుమల దారిలో చిరుత ఎటాక్..? అనే క్యాప్షన్‌తో యూట్యూబ్‌లో వీడియో వదిలారు. చివరికి చిరుత లేదు.. అదంతా ప్రాంక్ అని నెటిజన్లను ఫూల్స్‌ని చేసేశారు. ప్రస్తుతం ఈ ప్రాంక్ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

రెండో టెస్టుకు కూడా

గిల్ దూరం?

ఇంట్రాస్క్వాడ్ వార్మప్ మ్యాచ్‌లో శుభమన్ గిల్ వేలికి గాయం అయిన విషయం తెలిసిందే. బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో ఆసీస్‌తో జరిగిన తొలి టెస్టులో గిల్ ఆడలేకపోయాడు. తాజాగా గిల్ యొక్క గాయంపై మరొక కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వేలికి గాయం ఇంకా పూర్తిగా తగ్గకపోవడంతో, ప్రైమ్‌మినిస్టర్స్ %ఴ×% జట్టుతో జరిగే రెండు రోజుల వార్మప్ మ్యాచ్‌లో అతడు ఆడడం కష్టమే. అలాగే, అడిలైడ్ వేదికగా పింక్‌బాల్ టెస్టులో కూడా అతడు అందుబాటులో ఉండకపోవచ్చని క్రికెట్ వర్గాలు సూచిస్తున్నాయి. గిల్‌కు కనీసం రెండు నుండి మూడు వారాలు విశ్రాంతి అవసరమని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఈ విశ్రాంతి తర్వాతే అతని గాయం పరిస్థితిని పరిశీలించి, మళ్ళీ పరీక్షిస్తారు. "శుభ్‌మన్ గిల్‌కు కనీసం 14 రోజుల విశ్రాంతి అవసరమని వైద్య బృందం సూచించింది.

వార్మప్ మ్యాచ్‌లో అతడు ఆడడు

రెండో టెస్టు డిసెంబర్ 6న ప్రారంభం కానుంది. అప్పటికే గాయం పరిస్థితిని పరిశీలించి, నిర్ణయం తీసుకుంటారు.గాయం పూర్తిగా తగ్గకపోతే, రెండో టెస్టుకు అతడు దూరం కావడం ఖాయం. గాయం తగ్గితే, రెండో టెస్టుకు ముందు ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొని, తుది జట్టుపై నిర్ణయం తీసుకుంటాం" అని బీసీసీఐ వర్గాలు తెలిపారు. సీనియర్ పేసర్ మహ్మద్ షమీ ఆసీస్‌కు చేరడంపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది. రంజీ ట్రోఫీలో తన ఫామ్, ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్న షమీ, ఐపీఎల్ మెగా వేలంలో కూడా మంచి ధర అందుకున్నాడు. అయితే, రెండో టెస్టుకు షమీ ఆసీస్‌కు చేరతారని ఎటువంటి అధికారిక ప్రకటనలు లేవు. "షమీని ఆసీస్‌కు పంపించడంపై ఎలాంటి చర్చలు జరగలేదు. అక్కడి మైదానాలు ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉంటాయని తెలుసు. జట్టులో ఇప్పటికే చాలామంది పేసర్లు ఉన్నారు. పెర్త్‌లో ఫాస్ట్ బౌలర్లు మంచి ప్రదర్శన ఇచ్చారు" అని బీసీసీఐ వర్గాలు తెలిపారు. ఆస్ట్రేలియాతో రెండో టెస్టుకు దాదాపు పది రోజులు మాత్రమే ఉంది.తొలి టెస్టుకు దూరమైన రోహిత్ శర్మ జట్టుతో చేరాడు. అయితే, అతడు ఎవరి స్థానంలో వస్తాడనేది ఒక ప్రశ్నగా మారింది. ఓపెనర్‌గా వచ్చిన కేఎల్ రాహుల్ కీలక ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకున్నాడు. అలాగే, దేవదత్ పడిక్కల్ కూడా రెండో ఇన్నింగ్స్‌లో మెరుగైన ప్రదర్శన ఇచ్చాడు. రోహిత్ వస్తే,పడిక్కల్‌ను పక్కన పెట్టే అవకాశాలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు బ్యాటర్ల ప్లేస్‌మెంట్ కూడా కీలకమైన చర్చాంశంగా మారింది. రోహిత్ శర్మ ఓపెనర్‌గా వస్తారా? లేకపోతే కేఎల్ రాహుల్‌ను కొనసాగిస్తారా? అన్నది చూడాలి. ఒకవేళ రోహిత్‌తో యశస్వి ఓపెనింగ్ ప్రారంభిస్తే,కేఎల్‌ను వన్‌డౌన్‌లో ఆడించాల్సి ఉంటుంది. తదుపరి విరాట్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. పింక్‌బాల్ టెస్టులో బౌలింగ్ విభాగంలో పెద్ద మార్పులు ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

బజరంజ్ పూనియాపై 4 ఏళ్ల నిషేధం

నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ కఠిన చర్యలు

భారత ప్రముఖ రెజ్లర్ బజరంగ్ పునియాపై నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ కఠిన చర్యలు తీసుకుంది. యాంటీ డోపింగ్ నిబంధనలు ఉల్లంఘించినందుకు అతనిపై నాలుగేళ్ల నిషేధం విధించింది. ఈ నిర్ణయం పునియాకి ఆటగాడిగా అతని భవిష్యత్తు మీద గట్టి ప్రభావం చూపనుంది. మార్చి 10న జాతీయ జట్టుకు ఎంపిక ట్రయల్స్ సందర్భంగా డోప్ టెస్ట్ కోసం నమూనా ఇవ్వడానికి బజరంగ్ నిరాకరించడంతో ఈ నిర్ణయానికి వచ్చింది. అంతకుముందు, ఏప్రిల్ 23న టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన పునియాను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. అనంతరం, ప్రపంచ రెజ్లింగ్ సంస్థ యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్) కూడా అతనిపై చర్యలు తీసుకుంది. ఈ నిషేధంపై బజరంగ్ అప్పీల్ చేశాడు. మే 31న,క్రమశిక్షణా డోపింగ్ ప్యానెల్ నోటీసు జారీ చేయడంతో, అప్పటికే ఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా రద్దు చేసింది. అయితే, జూన్ 23న నాడా అతనికి అధికారిక నోటీసు పంపింది. ఇదిలా ఉండగా, బజరంగ్ తన సహచర రెజ్లర్ వినేష్ ఫోగట్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో అతనికి ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించారు. జూలై 11న బజరంగ్ నేరారోపణలను ధైర్యంగా సవాలు చేశాడు. చివరికి, సెప్టెంబర్ 20, అక్టోబర్ 4న జరిగిన విచారణల తర్వాత ఈ నిషేధం అమలులోకి వచ్చింది.



టెస్టు ర్యాంకింగ్స్‌లో బుమ్రా నం.1

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా ఐసీసీ మెన్స్ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకున్నారు. ఇటీవల ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో 8 కీలక వికెట్లు తీసిన బుమ్రా, ఈ విజయంతో టీమిండియాకు 295 రన్స్ భారీ తేడాతో గెలుపు అందించారు. ఈ ప్రదర్శనతో బుమ్రా, కగిసో రబాడ, జోష్ హేజిల్‌వుడ్‌లను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని సాదించాడు. బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో యశస్వి జైస్వాల్ రెండో స్థానానికి ఎగబాకారు. పెర్త్ మ్యాచ్‌లో 161 రన్స్ చేసి 825 పాయింట్లతో కెరీర్ బెస్ట్ సాధించారు. అయితే జో రూట్ కంటే 78 పాయింట్ల తేడాతో వెనుకంజలో ఉన్నారు. మరోవైపు 89 రన్స్ చేసిన ట్రావిస్ హెడ్ టాప్ 10లోకి చేరి 10వ స్థానంలో నిలిచారు. విరాట్ కోహ్లీ తన 30వ టెస్ట్ సెంచరీతో 13వ స్థానానికి ఎగబాకిన విషయం తెలిసిందే. టెస్ట్ ఆల్‌రౌండర్స్ జాబితాలో రవీంద్ర జడేజా, ఆర్. అశ్విన్ వరుసగా మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. ఆసీస్‌తో తొలి టెస్ట్ ఆడకపోయినప్పటికీ, ఈ జాబితాలో వారు ర్యాంకులను నిలబెట్టుకున్నారు. ఇక టెస్ట్ బౌలర్స్ ర్యాంకింగ్స్‌లో మొహమ్మద్ సిరాజ్ 25వ స్థానంలో ఉన్నారు. ఈ ర్యాంకింగ్స్ భారత్ క్రికెటర్ల అద్భుత ప్రదర్శనకు ప్రతిఫలంగా నిలిచాయి. బుమ్రా, జైస్వాల్, కోహ్లీ, జడేజా, అశ్విన్ అందరూ తమ ర్యాంకులను మెరుగుపరుచుకోవడంతో, భారత జట్టు టెస్టుల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది.

ఐపీఎల్ మెగా వేలంలో
భారీ ధరకు భారత పేసర్లు



రెండో రోజు ఐపీఎల్ మెగా వేలంలో భారత పేసర్లు అత్యధిక ధరలను దక్కించుకున్నారు. సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ కనీస ధర రూ. 2 కోట్లతో ప్రారంభమవగా, ముంబయి, లఖ్‌నవూ జట్లు పోటీలోకి వచ్చాయి.

చివరకు అనూహ్యంగా రేసులోకి చేరిన బెంగళూరు, భువనేశ్వర్‌ను రూ. 10.75 కోట్లకు తన జట్టులోకి చేర్చుకుంది. దీపక్ చాహర్ కూడా ఎక్కువ ధర దక్కించుకున్న పేసర్లలో ఒకడిగా నిలిచాడు. రూ. 2 కోట్ల కనీస ధరతో ప్రారంభమైన ఆయన వేలంలో ముంబయి, పంజాబ్ మధ్య పోటీ జరిగింది. చివరికి ముంబయి రూ. 9.25 కోట్లకు దీపక్‌ను దక్కించుకుంది. మరొక భారత పేసర్ ముకేశ్ కుమార్ వేలంలో అనూహ్య ధరకు చేరుకున్నాడు. రూ. 2 కోట్ల కనీస ధరతో చెన్నై, పంజాబ్ మధ్య పోటీ కొనసాగగా, ఆర్‌టీఎమ్ కార్డు ద్వారా ఢిల్లీ ముకేశ్‌ను రూ. 8 కోట్లకు సొంతం చేసుకుంది. టీమ్ ఇండియా ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ కూడా మంచి ధర పొందాడు. పంజాబ్, లఖ్‌నవూ మధ్య పోటీ జరిగి, చివరకు లఖ్‌నవూ రూ. 8 కోట్లకు ఆకాశ్‌ను తన జట్టులో చేర్చుకుంది. సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్ కనీస ధర రూ. 1.25 కోట్లుగా ఉండగా, పంజాబ్ కింగ్స్ అతడిని రూ. 7 కోట్లకు కొనుగోలు చేసింది. ఇక తుషార్ దేశ్‌పాండేను రాజస్థాన్ రూ. 6.50 కోట్లకు దక్కించుకుంది. భారత ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్య రూ. 2 కోట్ల కనీస ధరతో ప్రారంభమై, బెంగళూరు రూ. 5.75 కోట్లకు కొనుగోలు చేసింది.అఫ్గానిస్థాన్ ఆఫ్-స్పిన్నర్ గజన్‌ఫర్ రూ. 75 లక్షల కనీస ధరతో ప్రారంభమై, ముంబయి ఇండియన్స్ రూ. 4.80 కోట్లకు సొంతం చేసుకుంది. ఇక నితీష్ రాణా రూ. 4.20 కోట్లకు రాజస్థాన్ జట్టులో చేరగా, వాషింగ్టన్ సుందర్‌ను గుజరాత్ రూ. 3.20 కోట్లకు కొనుగోలు చేసింది. రెండో రోజు వేలంలో పలువురు ప్రముఖ ఆటగాళ్లు అన్‌సోల్డ్‌గా మిగిలారు.అజింక్య రహానె, పృథ్వీ షా, మయాంక్ అగర్వాల్, శార్దూల్ ఠాకూర్, కేఎస్ భరత్ వంటి భారత ఆటగాళ్లను ఏ ఫ్రాంఛైజీ కూడా తీసుకోలేదు.విదేశీ ఆటగాళ్లు కేన్ విలియమ్సన్, గ్లెన్ ఫిలిప్స్, ఆదిల్ రషీద్, కేశవ్ మహరాజ్, ముజీబుర్ రెహ్మన్, డారిల్ మిచెల్ కూడా ఈ సారి వేలంలో ఆకర్షణీయంగా నిలవలేకపోయారు. ఈ వేలం భారత పేసర్లకు అదృష్టంగా మారినప్పటికీ, కొన్ని ప్రముఖ ఆటగాళ్లు అన్‌సోల్డ్‌గా మిగిలి నిరాశకు గురయ్యారు.

బుమ్రాను ఎదుర్కొనే అవకాశం రానందుకు హ్యాపీ

మాజీ క్రికెటర్ నాజర్ హుస్సేన్ వ్యాఖ్య

2024 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్ అద్భుత విజయంతో శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమ్‌ఇండియా 295 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది. ఈ విజయంలో కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. అద్భుత ప్రదర్శనతో బుమ్రా 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

అయితే, ప్రతి సిరీస్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల గురించే ఎక్కువగా చర్చ జరుగుతుందని, బుమ్రాకు తగిన గుర్తింపు దక్కడం లేదని మాజీ క్రికెటర్ నాజర్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. "భారత్ ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌ను కోల్పోయిన తర్వాత అందరూ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ బ్యాటింగ్ వైఫల్యాల గురించే చర్చించారు. కానీ బుమ్రా బౌలింగ్ నాణ్యత గురించి పెద్దగా ఎవరూ మాట్లాడలేదు. భారత పిచ్‌లపై బుమ్రా అద్భుతమైన వేగం చూపించగలడు. ఆసీస్‌తో తొలి టెస్టుకు ముందు కూడా అతడు యార్కర్లు వేస్తాడు, బౌన్సర్లు సంధిస్తాడు, బంతులను నెమ్మదిగా వేస్తాడు అనే విషయం స్పష్టమైంది. కానీ అందరి దృష్టి మాత్రం కోహ్లీ మీదే ఉంది. రోహిత్ శర్మ ఆ మ్యాచ్‌కి అందుబాటులో లేకపోవడంతో జట్టు బ్యాలెన్స్‌పై ప్రశ్నలెత్తాయి. నాజర్ హుస్సేన్ ప్రకారం, బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. అతని గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. 150 వికెట్లకు పైగా తీసిన బౌలర్లలో అత్యంత తక్కువ సగటు కలిగిన రెండో బౌలర్ బుమ్రా. సెకండ్ వరల్డ్ వార్ తర్వాత ఈ ఘనత సాధించిన టాప్ బౌలర్ కూడా అతడే. ముఖ్యంగా, ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టును ఓడించడంలో బౌలర్ల పాత్ర చాలా అరుదుగా కనిపిస్తుంది. అయితే, కెప్టెన్‌గానూ బుమ్రా తన బాధ్యతలను సమర్థంగా నిర్వహించి జట్టు విజయానికి దోహదపడ్డాడు" అని హుస్సేన్ ప్రశంసించారు. ఈ విజయంతో టీమ్‌ఇండియా ట్రోఫీలో ముందంజ వేసింది. జస్‌ప్రీత్ బుమ్రా తన కెప్టెన్సీతోనే కాకుండా, అద్భుతమైన బౌలింగ్‌తో మ్యాచ్ ఫలితాన్ని మార్చివేశాడు. ఇది బుమ్రా క్రికెట్ కెరీర్‌లో మరొక కీలక మైలురాయిగా నిలిచింది.

"వక్ఫ్" వివాదం

ఇప్పుడు హాట్ టాపిక్ ఏంటీ అంటే.. వక్ఫ్ సవరణ బిల్లు-2024. ఈ బిల్లు వద్దని ప్రతిపక్షాలు.. తెచ్చే తీరుతామని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు స్పష్టం చేస్తోంది. తమిళనాడులోని ఒక గ్రామం మొత్తం తమదేనంటూ వక్ఫ్ బోర్డు ప్రకటించడంతో వక్ఫ్ బోర్డు రద్దుకు దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే కేంద్రం సవరణ బిల్లును తీసుకొస్తోంది. అసలు వక్ఫ్ అంటే ఏంటి? వక్ఫ్ చట్టం ఏం చెప్తోంది? సవరణలు ఎందుకు? వక్ఫ్ బోర్డుపై వివాదం ఏంటి? ప్రభుత్వ నిర్ణయాలు ఏంటి? ప్రతిపక్షాల రాద్ధాంతం ఏంటి? వక్ఫ్ అనే అంశం ఎలా వచ్చింది? వక్ఫ్ ఆస్తులను తిరిగి తీసుకోవచ్చా? అన్ని ఇస్లామిక్ దేశాలు వక్ఫ్ చట్టాన్ని కలిగి ఉన్నాయా? ప్రస్తుతం వక్ఫ్ బోర్డు పరిధిలో ఎన్ని ఆస్తులు ఉన్నాయి? వంటి అనేక ప్రశ్నలకు సమాధానాలివిగో..

వక్ఫ్ చట్టం ఏం చెప్తోందంటే..

1954లో వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చారు. అనంతరం 1995లో తొలిసారి సవరణలు చేశారు. ఆ సందర్భంగా వక్ఫ్ బోర్డుకు అనేక అధికారాలను కట్టబెట్టారు. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సవరణలు చేసి ఆ బోర్డుకు విశేష అధికారాలు కట్టబెట్టింది. అందులో ముఖ్యమైనది.. ఈ బోర్డు నిర్ణయాలను ఏ కోర్టులీ సవాల్ చేయలేదు. ఉదాహరణకు ఎవరి ఆస్తులనైనా స్వాధీనం చేసుకొనేలా ప్రత్యేక అధికారులు కల్పించారు. ఇలా.. దేశవ్యాప్తంగా మొత్తం 30 వరకు వక్ఫ్ బోర్డులు ఉన్నాయి. ఆ చట్టంతోనే తమిళనాడు గ్రామాన్ని వక్ఫ్ బోర్డు తనదిగా ప్రకటించింది. ఈ అనియంత్రిత వ్యవస్థను నియంత్రించే దిశగా మోదీ ప్రభుత్వం అడుగులు వేసింది. ఈ ఏడాది ఆగస్టు 8న రెండు బిలులు.. వక్ఫ్ (సవరణ) బిల్లు-2024, ముసల్మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లు-2024ను ప్రవేశపెట్టింది.

వక్ఫ్ (సవరణ) బిల్లు-2024..

వక్ఫ్ చట్టం-1995కు సవరణలు చేసిందే వక్ఫ్ (సవరణ) బిల్లు-2024. వక్ఫ్ ఆస్తులపై పాత చట్టంలో ఉన్న సవాళ్లు, సమస్యలను పరిష్కరించే దిశగా ఈ బిల్లును తీసుకొచ్చారు. దేశంలోని వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో అడ్మినిస్ట్రేషన్, మేనేజ్‌మెంట్ వ్యవస్థను మెరుగుపరిచే ఉద్దేశమే కొత్త బిల్లు. ఈ బిల్లును జాయింట్ కమిటీ ఆఫ్ పార్లమెంట్‌కు పంపాలన్న ప్రతిపక్షాల డిమాండ్ మేరకు జేపీసీకి పంపారు.

ముసల్మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లు-2024..

ముసల్మాన్ వక్ఫ్ చట్టం-1923ను రద్దు చేయడమే ముసల్మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లు-2024 ముఖ్య ఉద్దేశం. పాత చట్టంతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణ ప్రస్తుత కాలంలో సాధ్యం కానందున.. దీన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, ఏకరూపతను సాధించే దిశగా బిల్లును తీసుకొచ్చింది.

వక్ఫ్ అంటే..

వక్ఫ్ అంటే.. నిర్బంధం, నిషేధం, ఒక వస్తువును నిశ్చలంగా ఉంచటం అని అర్థం. ఇస్లామిక్ చట్టం ప్రకారం.. అల్లాకు అంకితమైనది. దానం చేసే వ్యక్తిని వకీఫ్ (దాత) అని అంటారు. ఆ ఆస్తిని ఆ వ్యక్తి తిరిగి పొందలేరు. వక్ఫ్ అనేది అరబ్బీ పదం. ఇస్లామిక్ చట్టం పరిధిలోని మత సంబంధిత ఆస్తులకు ప్రత్యేకంగా పెట్టిన పేరే వక్ఫ్. దీని ప్రకారం బోర్డు పరిధిలోని భూమిని వాడుకోవడానికి, అమ్మడానికి వీల్లేదు. ఈ ఆస్తి నిర్వహణ బాధ్యతలు ముతవల్లీ (ట్రస్టీ) చూస్తాడు. ఈ పదం తొలిసారి ఢిల్లీ సుల్తానుల కాలంలో వాడుకలోని వచ్చింది. సుల్తాన్ మైజుద్దీన్ శామ్ ఘూరీ.. జామా మసీదుకు రెండు గ్రామాలను దానం చేశాడు. వాటి నిర్వహణ బాధ్యతలను షైకుల్ ఇస్లామ్‌కు బదిలీ చేశాడు. అలా ఒక్కొక్కరు.. దానం చేసుకుంటూ వెళ్లటంతో దేశవ్యాప్తంగా వక్ఫ్ ఆస్తులు పెరిగిపోయాయి.

వక్ఫ్ బోర్డుపై తీవ్ర వ్యతిరేకత

- తొలిసారి 19వ శతాబ్దంలోనే వక్ఫ్ భూములపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. బ్రిటిష్ పాలనలో వక్ఫ్ అన్నదాన్నే తొలగించాలని డిమాండ్లు వెల్లువెత్తాయి. దీంతో వక్ఫ్ అనేది ఆమోద్యయోగమైనది కాదు అని నలుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం నిర్ణయించింది. కానీ ఆ నిర్ణయం అమలు కాలేదు. 1913లో వచ్చిన ముసల్మాన్ వక్ఫ్ వాలిడేటింగ్ యాక్ట్.. భారత్‌లో వక్ఫ్‌కు అధికారాలు పెరిగిపోయాయి. ఇదే వ్యతిరేకత తర్వాత కూడా కొనసాగింది.
- ప్రస్తుతం దేశంలో ముస్లింలతో పాటు జైనులు, సిక్కులు సహా పలు వర్గాలు మైనారిటీలుగా ఉన్నారు. ఇతర మతాల వారికి లేని ఇలాంటి చట్టం వక్ఫ్ బోర్డు ద్వారా ఒక్క ముస్లింలకే ఉంది. దీన్నే హిందువులు సహా ఇతర మైనారిటీ వర్గాలు వ్యతిరేకిస్తున్నాయి.
- మత ప్రాతిపదికన ట్రైబ్యునల్ ఉండటం ఏంటీ? ఒక దేశం.. రెండు చట్టాలా? ఒక దేశం ఒకే ఆస్తి ఉండాలి అనేది మరో వాదన.
- ఒకసారి వక్ఫ్ భూమి అని ప్రకటిస్తే అది ఎప్పటికీ వక్ఫ్ భూమి అన్న వ్యాఖ్య అనేక వివాదాలకు కారణం అవుతోంది.
- కోర్టుల ఆదేశాలు ఈ ట్రైబ్యునల్‌కు వర్తించపోవడం మరింత వివాదం అవుతోంది.
- వక్ఫ్ ఆస్తుల సర్వే విషయంలో సర్వే కమిషనర్ పనితీరు ఆశాజనకంగా ఉండకపోవడంతో వక్ఫ్ చట్టంపై వ్యతిరేకత వస్తోంది.
- వక్ఫ్ ఆస్తుల సర్వేను ఇప్పటికీ గుజరాత్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు చేపట్టలేదు. ఉత్తరప్రదేశ్‌లో 2014లోనే సర్వేకు ఆదేశాలిచ్చినా ఇప్పటికీ ప్రారంభం కాలేదు.
- వక్ఫ్ చట్టంలోని కొన్ని లొసుగులను ఆసరాగా చేసుకొని రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు కూడా తప్పుడు పనులు చేస్తున్నట్టు తెలిసింది. వక్ఫ్ బోర్డుల చర్యలు వర్గాల మధ్య విభేదాలను పెంచుతున్నాయి.
- వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 40ని మిస్ యూజ్ చేసినట్లు అనేక సందర్భాల్లో రుజువైంది.

ప్రశ్నలు.. సమాధానాలు

- వక్ఫ్ ఆస్తులను రికవరీ చేసుకోవచ్చా?
  చేసుకోరాదు
- అన్ని ఇస్లామిక్ దేశాలు వక్ఫ్ ఆస్తులను కలిగి ఉన్నాయా?
  లేదు. టర్కీ, లిబియా, ఈజిప్ట్, సూడాన్, లెబనాన్, జోర్డాన్, సిరియా, ట్యునీషియా, ఇరాక్‌లో వక్ఫ్ అనేదే లేదు. భారత్‌లో వక్ఫ్ ఆస్తులు భారీగా ఉండటమే కాదు.. కాపాడేందుకు చట్టం కూడా ఉంది.
- వక్ఫ్ బోర్డు నియంత్రణలో ఎన్ని ఆస్తులు ఉన్నాయి?
  ప్రస్తుతం వక్ఫ్ బోర్డు పరిధిలో 8.7 లక్షల ఆస్తులు ఉన్నాయి. ఆ భూముల విలువ రూ.1.2 లక్షల కోట్లు. ప్రపంచంలోనే వక్ఫ్ అత్యధిక ఆస్తులు కలిగి ఉన్నది భారత్‌లోనే. భారత ఆర్మీ, రైల్వే శాఖ తర్వాత అత్యధిక భూములు కలిగి ఉన్నది వక్ఫ్ బోర్డే.
- వక్ఫ్ బోర్డు పరిధిలో రిజిస్టర్ అయిన వక్ఫ్ ఎస్టేట్లు ఎన్ని?
  3,56,071 వక్ఫ్ ఎస్టేట్లు
- వక్ఫ్ బోర్డు పరిధిలో ఉన్న స్థిరాస్తులు ఎన్ని?
  8,72,328 స్థిరాస్తులు రిజిస్టర్ అయ్యాయి
  వక్ఫ్ బోర్డు పరిధిలో ఉన్న చరాస్తులు ఎన్ని?
  16,713 చరాస్తులు రిజిస్టర్ అయ్యాయి
- వక్ఫ్ బోర్డు వద్ద ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి?
  మొత్తం 40,951 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో 9,942 కేసులు ముస్లిం వర్గాల ప్రజలే వక్ఫ్‌పైన వేసిన కేసులు ఉన్నాయి.

వక్ఫ్ వివాదాలు

తమిళనాడు-తిరుచెంతురాయ్ గ్రామం: ఈ గ్రామం మొత్తాన్ని వక్ఫ్ బోర్డు తన ఆస్తిగా ప్రకటించింది. దీంతో ఆ ఊరిలోని రైతులు తమ భూములు అమ్ముకోవడానికి, బ్యాంకులో తాకట్టు పెట్టుకోవడానికి వీల్లేకుండా పోయింది.

బెంగళూరు ఈద్గా గ్రౌండ్ : ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఏ ముస్లిం సంస్థకూ ఈద్గా గ్రౌండ్‌ను రాసిచ్చినట్లు ఆధారాలు లేవు. కానీ వక్ఫ్ బోర్డు.. అది 1850 నుంచి వక్ఫ్ ఆస్తేనని స్పష్టం చేస్తోంది.

సూరత్ మున్సిపల్ కార్పొరేషన్: ఈ మధ్యే గుజరాత్‌లోని సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ బిల్డింగ్ కూడా వక్ఫ్ ఆస్తేనని వక్ఫ్ బోర్డు వాదిస్తోంది. మొగలుల కాలంలో ఈ భవనాన్ని హజ్ యాత్రికుల కోసం వాడారు. బ్రిటిష్ పాలనలో బ్రిటిష్ పాలకుల ఆధీనంలో ఉండేది. 1947లో ఆ భవనం భారత ప్రభుత్వానికి బదిలీ అయ్యింది. అయితే డాక్యుమెంట్లలో అప్‌డేట్ కాకపోవడంతో ఆ భవనం తమదేనని వక్ఫ్ బోర్డు అంటోంది.

వక్ఫ్ (సవరణ) బిల్లు పాసైతే..

- కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డులకు ఉన్న అధికారాలను కట్టడి చేయవచ్చు.
- వక్ఫ్ బోర్డుల నిర్వహణలో మరింత పారదర్శకత వస్తుంది.
- వక్ఫ్ బోర్డుల్లో మహిళలకు ప్రాతినిథ్యం దక్కుతుంది.
- వక్ఫ్ ఆస్తుల నిర్వహణ, పర్యవేక్షణ జిల్లా కలెక్టర్లకు ఉంటుంది.
- ఏదైనా భూమిని, ఆస్తిని వక్ఫ్ బోర్డులు తమదిగా ప్రకటించలేవు.
- వక్ఫ్ బోర్డుల అధికార దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుంది.
- ఏ ఆస్తినీ స్వచ్ఛందంగా తమ ఆస్తిగా ప్రకటించుకోలేవు.
- ఒక ఆస్తి వక్ఫ్‌కి చెందినదా? కాదా? అని నిర్ణయించే హక్కు వక్ఫ్ బోర్డుకు ఉండదు.
- ముగ్గురు సభ్యుల వక్ఫ్ ట్రైబ్యునల్ ఇద్దరు సభ్యులకే పరిమితం కానుంది.
- ఈ ట్రైబ్యునల్ నిర్ణయాలు కూడా అంతిమం కావు.
- ట్రైబ్యునల్ నిర్ణయాలను 90 రోజుల్లో హైకోర్టులో సవాల్ చేయొచ్చు.

OWNED, PUBLISHED AND PRINTED BY **TIRUMALASHETTY RAMACHANDRA RAO**, PRINTED AT VAIBHAV ART PRINTERS, #11-5-419, RED HILLS, LAKADIKAPOOL, HYDERABAD500004, TELANGANA, PUBLISHED AT 6-1-628/4/7, MARKET ROAD, KHIRATABAD, HYDERABAD-4, TELANGANA EDITOR : **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NUMBER: APTEL/2008/26409, CELL: 9666711515, EMAIL: rhushinews@gmail.com